ANN తెలుగు
Follow: @ANNTELUGU
25-08-2025
# మహా పత్రిక
సోమవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 262 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## దేవుడు మంచి డిజైనర్.. నేచర్ మంచి గురువు

### మనం మంచి స్టూడెంటా కాదా అనేది ప్రశ్న

తెలంగాణ రైజింగ్ 2047.. ట్రిలియన్ డాలర్ ఆర్థిక లక్ష్యం

స్టార్టప్‌లు, ఎంఎస్ ఎంఈలకు

తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహం సీఎం రేవంత్

**హైదరాబాద్, మహా:** తెలంగాణ ను ప్రపంచ స్థాయి ఆవిష్కరణల కేంద్రంగా మలిచేందుకు కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్ లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. జీవవిజ్ఞానం, వైద్య రంగం, ఆవిష్కరణల ప్రాధాన్యం గురించి ఆయన విశ్లేషిస్తూ తెలంగాణను ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. "దేవుడు ఒక మంచి డిజైనర్, ప్రకృతి మంచి గురువు. మనం మంచి విద్యార్థులమా కాదా అనేది ప్రశ్న," అని సీఎం రేవంత్ అన్నారు.

మిగతా 2లో

**టాప్ న్యూస్**

## తేల్చుకుందాం రా

- సీఎం రేవంత్ కు కేటీఆర్ సవాల్
- ఉప ఎన్నికలకు వెళ్లే దమ్ము ఉందా?




03

## బాలకృష్ణకు అరుదైన అంతర్జాతీయ గౌరవం

- తొలి భారతీయ నటుడిగా రికార్డ్
- హీరోగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్నందుకు ఈ పురస్కారం
- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి గోల్డ్ ఎడిషన్ గుర్తింపు
- ఆగస్టు 30న హైదరాబాద్‌లో ఘన సన్మానం

02



## బ్యాంకు లోన్లకు సిబిల్ స్కోరు తప్పనిసరి కాదు

- స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం



02

# కవిత కొత్త పార్టీ?

## అమెరికా నుండి వచ్చాక బిగ్ బ్లాస్ట్

బొగ్గు సంఘం ఎపిసోడ్‌తో తెగదెంపులు ఖరారు

అన్నా.. నాతో కలిసి రండి.. పలువురు నేతలకు ఫోన్లు

జిల్లాల వారీగా కలిసొచ్చేవారిపై కసరత్తు

కవిత వెంట నడిచేందుకు పలువురు మాజీ ఎమ్మెల్యేలు సై

తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు



**హైదరాబాద్, మహా:** తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత సంచలనాలకు సిద్ధమవుతున్నారు. అమెరికా నుండి రాగానే మరో బిగ్ బ్లాస్ట్ ఖాయమని పొలిటికల్ సర్కిల్స్ లో వినబడుతోంది. కవిత కొత్తపార్టీ ఏర్పాటుకు సన్నాహాలు చేసుకుంటున్నారని బిఆర్ఎస్ నేతల్లో చర్చ జరుగుతోంది. ఇందులో భాగంగానే గతంలో కవితతో కలిసి పనిచేసిన పలువురు నేతలను తెలంగాణ జాగృతి ద్వారా పనిచేసేందుకు, పూర్తిస్థాయి రాజకీయ ప్రయాణానికి సిద్ధం కావాలని ఆహ్వానించినట్లు తెలిసింది. ఇప్పటికే జిల్లాకో ముఖ్యనేతను ఎంపిక చేసుకోగా, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ కార్పోరేషన్ ఛైర్మన్ లు కూడా కవితతో ప్రయాణానికి సై అన్నట్లు తెలిసింది. అన్నా.. నాతో కలిసి రండి. అందరం కలిసి గౌరవంగా పనిచేద్దాం.. ప్రజల కోసం పోరాడుదాం. మీ భవిష్యత్తుకు నాది హామీ అని స్పష్టమైన భరోసా ఇస్తున్నట్లు సమాచారం. దీంతో కొందరు నేతలు తమ జెండాలు పక్కన పెట్టి.. కవిత ఎజెండా కోసం పనిచేసేందుకు రెడీ అయినట్లు తెలిసింది. తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం కోసం, సింగరేణి కార్మికుల కోసం మొదటి నుండీ పనిచేసిన కల్వకుంట్ల కవితకు సింగరేణి వ్యాప్తంగా విస్తృత పరిచయాలున్నాయి.

02

# రాహుల్.. రాహుల్



## బీహార్‌లో యాత్రకు ఫుల్ క్రేజ్

అరరియా జిల్లాలో బుల్లెట్ బైక్‌పై యాత్ర

**భారీగా బారులు తీరిన ప్రజలు**

సెప్టెంబర్ 1న ముగియనున్న ఓటర్ అధికారయాత్ర

ఓట్లచోరీని అడ్డుకుని తీరుతామని రాహుల్ ప్రకటన

**మహా నెట్ వర్క్:** రాహుల్.. రాహుల్.. బీహార్ ప్రజలు ఇపుడీ నినాదంతో నినదిస్తున్నారు. ఈ నెల 17న ససారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర కు ప్రజల్లో స్పందన వెల్లువెత్తుతోంది. ఓట్లచోరీతో మోదీ ప్రధాని అయ్యారని, దీనిని అడ్డుకుని తీరుతామంటూ చేపట్టిన యాత్రకు ప్రజలలో భారీ స్పందన కనడుతోంది. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ తో కలిసి ఈ యాత్రలో భాగంగా ఆదివారం ఇరువురు నేతలు అరరియా జిల్లాలో బుల్లెట్ బైక్‌పై ప్రయాణించి అందరి దృష్టిని ఆకర్షించారు. పూర్నియా జిల్లాలోని అరారియా వీధుల గుండా మోటారు సైకిళ్ళు నడపగా, వీరిని చూడటానికి రెండు కళ్ళు చాలవన్నట్లుగా అక్కడి జనం భారీ సంఖ్యలో బారులు తీరారు. రాహుల్, తేజస్వి బైక్‌పై వెళ్తుండగా ప్రజలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి వారికి అభివాదం చేశారు. ఈ స్పందన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ యాత్ర 16 రోజుల పాటు 20 జిల్లాలకు పైగా కొనసాగి, సెప్టెంబర్ 1న పట్నాలో నిర్వహించే భారీ సభతో ముగియనుంది.

### ఓట్లచోరీ అడ్డుకుని తీరుతాం

బీహార్‌లో ఓట్ల చోరీని ప్రతిపక్ష ఇండియా కూటమి అడ్డుకొని తీరుతుందని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. యాత్రలో భాగంగా జరిగిన ర్యాలీలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. దేశంలో ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడం ద్వారా పేదలు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తోందని విమర్శించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ రాజ్యాంగ విరుద్ధమన్న రాహుల్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీజేపీ పేదలకు అవకాశాల ద్వారాలు మూసివేసిందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీహార్‌లో బీజేపీకి అనుకూలంగా ఓట్లు దొంగిలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు.



## కామ్రేడ్ సురవరం ఇక సెలవు..

### ముగిసిన సుధాకర్ రెడ్డి అంతిమయాత్ర

ఆయన భౌతికకాయాన్ని మెడికల్ కళాశాలకు అప్పగింత

నివాళి అర్పించిన తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్, చంద్రబాబు

02



## రాష్ట్రంలో గెలిచిన బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతోనే..

- బండి సంజయ్ కూడా అంతే.. దొంగ ఓట్లు లేకుంటే గెలిచే సీన్ లేదు
- బీసీలకు అన్యాయం చేస్తుంటే ఆయన ఎప్పుడైనా ప్రశ్నించారా?
- బీఆర్ఎస్ మూడు ముక్కలైంది.. నాలుగో ముక్క కోసం ఇంకోరు ఎదురుచూస్తున్నారు
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు
- కరీంనగర్‌లో రెండో విడత జనహిత షురూ.. పాల్గొన్న మీనాక్షి, పొన్నం, వివేక్, అడ్లూరి

03

## రాష్ట్రంలో మద్యం ఫుల్.. మందులు నిల్

- గ్రామాలంతా అయోమయం, గందరగోళం అయిపోయాయి
- డెంగ్యూతో మరణించిన మహేష్, శ్రావణ్ మరణాలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే
- మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు




03

SRI GOLD
TRUSTED GOLD BUYERS

| బంగారం ధరలు | |
| --- | --- |
| 24 క్యారెట్ | 1,01,620 |
| 22 క్యారెట్ | 93,150 |
| సిల్వర్ (కేజీ) | 1,20,000 |


## సోషల్ మీడియా డబుల్ ఎడ్జ్ స్వోర్డ్

- అది శత్రువుపై ప్రయోగించాలి తప్ప, మనలో మనపై కాదు
- ఓటమి భయంతో కాంగ్రెస్ పంచాయతీ ఎన్నికలు పెట్టడం లేదు
- ఐటీ, సోషల్ మీడియా వర్క్ షాప్‌లో ఎంపీ ఈటల కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, మహా:** సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండటానికి సమాచారం తెలిసి ఉండాలి, వెంటనే స్పందించే నైపుణ్యం, క్రియేటివిటీ ఉండాలి. తక్కువ సమయంలో, తక్కువ లైన్లలో ఎక్కువ కంటెంట్ సృష్టించగలిగే వారే సమర్థవంతమైన యోధులని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల బీజేపీ సోషల్ మీడియా, ఐటీ, సోషల్ మీడియా వర్క్ షాప్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. సోషల్ మీడియా డబుల్ ఎడ్జ్ స్వోర్డ్ లాంటిది.

మిగతా 3లో


## బీసీ బిల్లు ఆమోదించేలా చూడండి!

కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసిన స్పీకర్ గడ్డం ప్రసాద్



**ఢిల్లీ, మహా:** ఢిల్లీలో జరుగుతున్న శాసనసభ స్పీకర్ల సదస్సు హిందీలో చర్చలకు ముచ్చటగా మారిన సమయంలో, ఒక ముఖ్యమైన పరిణామం చోటు చేసుకుంది. ప్రారంభోపన్యాసం అనంతరం తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

మిగతా 3లో



# కవిత కొత్త పార్టీ?

## అమెరికా నుండి వచ్చాక బిగ్ బ్లాస్ట్

బొగ్గు సంఘం ఎపిసోడ్‌తో తెగదెంపులు ఖరారు

అన్నా.. నాతో కలిసి రండి.. పలువురు నేతలకు ఫోన్లు

జిల్లాల వారీగా కలిసొచ్చేవారిపై కసరత్తు

కవిత వెంట నడిచేందుకు పలువురు మాజీ ఎమ్మెల్యేలు సై

తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు

**హైదరాబాద్, మహా:** తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత సంచలనాలకు సిద్ధమవుతున్నారు. అమెరికా నుండి రాగానే మరో బిగ్ బ్లాస్ట్ ఖాయమని పొలిటికల్ సర్కిల్స్ లో వినబడుతోంది. కవిత కొత్త పార్టీ ఏర్పాటుకు సన్నాహాలు చేసుకుంటున్నారని బిఆర్ఎస్ నేతల్లో చర్చ జరుగుతోంది. ఇందులో భాగంగానే గతంలో కవితతో కలిసి పనిచేసిన పలువురు నేతలను తెలంగాణ జాగృతి ద్వారా పనిచేసేందుకు, పూర్తిస్థాయి రాజకీయ ప్రయాణానికి సిద్ధం కావాలని ఆహ్వానించినట్లు తెలిసింది. ఇప్పటికే జిల్లాకో ముఖ్యనేతను ఎంపిక చేసుకోగా, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ కార్పోరేషన్ ఛైర్మన్ లు కూడా కవితతో ప్రయాణానికి సై అన్నట్లు తెలిసింది. అన్నా.. నాతో కలిసి రండి. అందరం కలిసి గౌరవంగా పనిచేద్దాం.. ప్రజల కోసం పోరాడుదాం. మీ భవిష్యత్తుకు నాది హామీ అని స్పష్టమైన భరోసా ఇస్తున్నట్లు సమాచారం. దీంతో కొందరు నేతలు తమ జెండాలు పక్కన పెట్టి.. కవిత ఎజెండా కోసం పనిచేసేందుకు రెడీ అయినట్లు తెలిసింది. తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం కోసం, సింగరేణి కార్మికుల కోసం మొదటి నుండీ పనిచేసిన కల్వకుంట్ల కవితకు సింగరేణి వ్యాప్తంగా విస్తృత పరిచయాలున్నాయి. కార్మికనేతలతో, కార్మికులతో సంబంధాలున్నాయి. కార్మికుల వారసులకు ఉద్యోగాల సాధన అసాధ్యమనుకున్నదానిని కవిత చొరవ, ఒత్తిడి వల్లే సాధ్యమైందని సింగరేణి ప్రాంతాల ప్రజలు విశ్వసిస్తున్నారు. ఇక బతుకమ్మతో కూడా కవిత అన్ని జిల్లాల్లో రాజకీయాలకు అతీతంగా సంబంధాలు ఏర్పాటుచేసుకున్నారు. ఇక జాగృతి కమిటీలు బీఆర్ఎస్ పార్టీకి ధీటుగా అన్ని ప్రాంతాల్లో మొదటి నుండీ ఉన్నాయి. చాలా చోట్ల బిఆర్ఎస్ కమిటీలు లేని చోట కూడా జాగృతి కమిటీలు ఉన్నాయి. నిర్మాణంపై కవితకు ఉన్న శ్రద్ధకు ఇది నిదర్శనంగా విశ్లేషిస్తున్నారు.

### నాయిని ప్లేస్ లో కవిత

గతంలో హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షులుగా నాయిని నర్సింహారెడ్డి ఉన్నారు. కేసీఆర్ మంత్రివర్గంలో హోంమంత్రిగా ఉండి కూడా నాయిని హెచ్ ఎంఎస్ సంఘం బాధ్యతల్లో కొనసాగారు. తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘానికి వ్యతిరేకంగా ప్రచారం చేశారు. ఆ సమయంలో ట్రేడ్ యూనియన్ వేరు, ప్రభుత్వం వేరు అని పార్టీవర్గాలు వివరణ ఇచ్చాయి. కవిత విషయంలో మాత్రం అడుగేస్తే దుష్ప్రచారం చేస్తున్నాయని మద్దతుదారులు మండిపడుతున్నారు. హెచ్ ఎంఎస్, తెలంగాణ జాగృతి కలిసి పని చేయాలని నిర్ణయించగా, కల్వకుంట్ల కవితను హెచ్ ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నుకోనున్నారు. కవిత పెద్దదిక్కుగా ఉంటే హెచ్ ఎంఎస్ సింగరేణి వ్యాప్తంగా మళ్ళీ పూర్వవైభవం సంతరించుకుంటుందని కార్మిక నాయకులు అంటున్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ పాలిటిక్స్ లో కవిత హాట్ టాపిక్ గా మారడం ఖాయంగా కనబడుతున్నది.

### స్థానికంలో సై

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడ్డాక సర్కారు పై పోరాటంలో కవిత ముందుంది. బిఆర్ఎస్ కంటే ముందు పలు అంశాలపై కవిత సవాల్ విసిరింది. తెలంగాణలో బీసీ నినాదం, రిజర్వేషన్ల అంశాలను ప్రధానపార్టీల కంటే ముందే కవిత నిలదీసింది. ఢిల్లీలో ధర్నాకు పిలుపునిచ్చింది. ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేసింది. కవిత ఎజెండాను మిగతా రాజకీయపార్టీలు ఫాలో కావాల్సిన పరిస్థితిని పలు సందర్భాల్లో తీసుకొచ్చింది. చాలా జిల్లాల్లో కవితకు మద్దతుగా నిలిచిన వారికి, కవితతో ప్రయాణం చేసిన వారికి టికెట్లు దక్కే పరిస్థితి లేకపోవడం, ఈ అంశాన్ని కవిత లేఖలో కూడా ప్రస్తావిచడంతో కవిత సొంతపార్టీ ప్రస్థానం కూడా స్థానిక ఎన్నికలతోనే మొదలయ్యే సూచనలు కనబడుతున్నాయి.




## అమెరికాకు వెళ్లినపుడే సమస్యలు

కవిత చాలా కాలంగా.. తనకు బిఆర్ఎస్ సెట్ కాదని, కొందరు తనను రాజకీయం చేయనీయరని.. అడుగడుగునా అవమానిస్తారని అంచనాకొచ్చినట్లు కనబడుతోంది. అందులో భాగంగానే ప్రత్యామ్నాయ రాజకీయ ప్రయాణానికి బాటలు వేసుకుంటున్నట్లు కనబడుతోంది. గతంలో చాలా మంది నేతలు పార్టీలు పెట్టి వెళ్ళిపోయినా, కవిత నిజంగా ప్రత్యామ్నాయ పార్టీ పెడితే అంత అషామాషీగా ఉండదని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. కుటుంబం వారించినపుడే తెలంగాణ జాగృతి ద్వారా భారీ కార్యక్రమాలు చేపట్టి బతుకమ్మతో, సాహిత్యంతో తెలంగాణ సమాజంలో ముద్ర వేసిందని, రాజకీయంగా పోటీచేయించాల్సిన అనివార్యస్థితిని తెచ్చిందన్న చర్చ పార్టీవర్గాల్లో ఉంది. బీఆర్ఎస్ పార్టీలో కవిత తన పోరాటాల ద్వారా, రాజీలేని పనితీరు ద్వారా రాణించిందని, అధినేత కుమార్తె అయినా సొంత పార్టీ నేతల వెన్నుపోట్లతో కష్టాల పాలయిందని కవిత అభిమానులు అంటున్నారు. లిక్కర్ కేసులో అరెస్ట్ ఆపగలిగే అవకాశమున్నా ఆపలేదని, తాము బిఎల్ సంతోష్ ను అరెస్ట్ చేయడానికి ప్రయత్నించడం వల్లే కవితపై కేసు పెట్టి అరెస్ట్ చేశారని కేసీఆర్ స్వయంగా చెప్పారు. అయినా కవిత కు కు వ్యతిరేకంగా కొన్ని బిఆర్ఎస్ టీమ్ లు పనిచేశాయని, గతంలో అమెరికా వెళ్ళినపుడు కవిత లేఖ లీక్ చేశారని.. ఇపుడు అమెరికా వెళ్ళినపుడు తెలంగాణ బొగ్గుగని కార్మిసంఘం బాధ్యతల నుండి తొలగించి మరొకరిని గౌరవ అధ్యక్షురాలిగా కార్మిక చట్టాలకు విరుద్ధంగా ఎన్నుకున్నారని కవిత అభిమానులు అంటున్నారు. సెప్టెంబర్ 1 న కవిత ఇండియాకు తిరిగి రానుండగా, ఆ తర్వాత వరుస బిగ్ బ్లాస్ట్ లు ఉండబోతున్నాయన్న చర్చ ఉంది.

# బాలకృష్ణకు అరుదైన అంతర్జాతీయ గౌరవం

## తొలి భారతీయ నటుడిగా రికార్డ్

హీరోగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్నందుకు ఈ పురస్కారం

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి గోల్డ్ ఎడిషన్ గుర్తింపు

ఆగస్టు 30న హైదరాబాద్‌లో ఘన సన్మానం



**హైదరాబాద్, మహా :** నటసింహం నందమూరి బాలకృష్ణ తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఒక అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని అందుకున్నారు. భారతీయ సినీ పరిశ్రమలో కథా నాయకుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, బ్రిటన్ కు చెందిన ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' (డబ్ల్యూబీఆర్) ఆయనకు 'గోల్డ్ ఎడిషన్ రికగ్నిషన్' పురస్కారాన్ని ప్రకటించింది. ఈ మైలురాయిని చేరుకుని, ఈ గౌరవాన్ని పొందిన తొలి భారతీయ నటుడిగా బాలకృష్ణ చరిత్ర సృష్టించారు. యాభై ఏళ్ల పాటు హీరోగా కొనసాగడం అనేది భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అరుదైన విషయం. ఈ విశేషమైన ఘనతను గుర్తించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ, బాలకృష్ణ సినీ ప్రయాణాన్ని ప్రశంసిస్తూ ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని ఆగస్టు 30వ తేదీన హైదరాబాద్‌లో ఒక భారీ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ వేడుకలో బాలకృష్ణకు అధికారికంగా పురస్కారాన్ని అందజేయనున్నారు. ఈ వార్త తెలియగానే ఆయన అభిమానులు సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. లండన్‌లో ప్రధాన కార్యాలయం ఉన్న డబ్ల్యూబీఆర్ యూకే, యుఎస్, కెనడా, స్విట్జర్లాండ్, ఇండియా మరియు యుఎఇలలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంస్థ, వారి అత్యంత ప్రతిష్టాత్మకమైన గౌరవాలలో ఒకదాన్ని నట సింహం నందమూరి బాలకృష్ణకు ప్రదానం చేస్తున్నారు భారతీయ సినిమాలో అత్యంత ఘనమైన ఆయన వారసత్వం ఇప్పుడు డబ్ల్యూబీఆర్ గోల్డ్ ఎడిషన్‌లో నమోదు అవుతుంది.

ఈ ప్రత్యేక గుర్తింపు బాలకృష్ణ అపూర్వమైన సినిమా జైత్రయాత్రకి అత్యంత గౌరవప్రదమైన ఘనతగా నిలుస్తుంది 50 ఘనమైన సంవత్సరాలు ప్రముఖ హీరోగా కొనసాగిన అద్భుతమైన మైలురాయి, ఇది ప్రపంచ సినిమాలో కూడా అత్యంత అరుదైన సంఘటన గా నిలుస్తుంది. తన కెరీర్ అంతటా, బాలకృష్ణ తన తండ్రి, లెజెండరీ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) శాశ్వత వారసత్వాన్ని కాపాడుకోవడమే కాకుండా, టాలీవుడ్‌లో తన ఆల్ రౌండర్ ప్రతిభతో, శక్తివంతమైన స్క్రీన్ ప్రెజెన్స్ మరియు తన కళపట్ల అవిరామమైన నిబద్ధతతో తనదైన గుర్తింపును సాధించుకున్నారు. ఆయన ప్రయాణం ఉత్సాహం, క్రమశిక్షణ మరియు శాశ్వత కళాత్మకతకు సాక్ష్యం, ఇది అన్నితరాల సినిమా ప్రేమికులను వారికి అభిమాన పాత్రులను చేసింది. అందరు కళాకారులలాగానే, బాలకృష్ణ మార్గంలో అనేక సవాళ్లు ఎదుర్కొన్నారు, కానీ ఆయన స్థిరత్వం, ధైర్యం మరియు విభిన్న పాత్రలతో నిరంతర ప్రయోగాలు ఎప్పటికప్పుడు మారుతున్న పరిశ్రమలో ఆయనను విజేతగా నిలిపాయి.

ఆయన గౌరవాల జాబితాకు బాలకృష్ణ గతంలో సినిమా మరియు సమాజానికి చేసిన సేవలకు భారత దేశం యొక్క అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన పద్మ భూషణ్‌తో సత్కరించబడ్డారు. అంతేకాకుండా, ఆయన విమర్శకులచే ప్రశంసించబడిన మరియు వాణిజ్యపరంగా విజయవంతమైన చిత్రం భగవంత్ కేసరి ప్రతిష్టాత్మకమైన జాతీయ అవార్డును గెలుచుకుంది. బాలకృష్ణ హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గంలో అద్భుతమైన హ్యాట్రిక్ విజయాన్ని సాధించి చరిత్ర సృష్టించారు, ప్రజల విశ్వాసం, ప్రేమను మరోసారి గెలుచుకున్నారు. ఆయన అవిరామ నిబద్ధత, డైనమిక్ లీడర్‌షిప్‌తో, హిందూపూర్‌ను మార్చడమే కాకుండా దానిని ఆదర్శ నియోజకవర్గంగా రూపొందించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో బెంచ్‌మార్క్‌లను సృష్టించారు.

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సీఈవో సంతోష్ శుక్లా జారీ చేసిన అధికారిక ప్రశంసలో, బాలకృష్ణ ఐదు దశాబ్దాల సినిమా సేవలను మిలియన్ల మందికి స్ఫూర్తిగా ప్రశంసించారు ఇది భారతీయ సినిమాలో గోల్డెన్ బెంచ్‌మార్క్‌ను స్థాపించిన వారసత్వం. సంప్రదాయాలలో లోతుగా పాతుకుపోయి ఉండి నిరంతరం తనను తాను పునర్నిర్మించుకునే ఆయన సామర్థ్యం, ప్రముఖ నటుడి ప్రయాణాన్ని మాత్రమే కాకుండా తరాలను కలిపే సాంస్కృతిక వారసత్వాన్ని కూడా ప్రతిబింబిస్తుంది. కానీ బాలకృష్ణ గొప్పతనం సిల్వర్ స్క్రీన్‌కు మించి విస్తరించింది. గత 15 సంవత్సరాలుగా, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్‌గా, ఆయన పబ్లిక్ సర్వీస్‌ను ఒక ఉదాత్త మిషన్‌గా నిరూపించారు. జీవితాలను మార్చడం, ఆశను అందించడం, అత్యంత అవసరమైన వారికి కరుణామయ ఆరోగ్య సేవలు చేరువ చేయడం.. కళాత్మక ప్రతిభ, మానవతావాద లీడర్‌షిప్ యొక్క ఈ అరుదైన కలయిక, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో గర్వంగా నిలబడే స్థిరత్వం, అంకితభావం మరియు సామాజిక ఉద్ధరణ యొక్క గొప్పతనాన్ని నిరూపిస్తుంది.

నట సింహం నందమూరి బాలకృష్ణ డబ్ల్యూబీఆర్ గోల్డ్ ఎడిషన్‌లో చేరిక ఒక గుర్తింపు కంటే ఎక్కువ ఇది అర్ధ శతాబ్దానికి పైగా స్టార్‌డమ్‌ను పునర్నిర్వచించిన ఐకానిక్ నటుడి ప్రపంచవ్యాప్త ఉత్సవం. ఆయన ఆరోగ్య సేవలు మరియు సామాజిక కారణాలకు చాంపియన్ అయిన కరుణామయ నాయకుడు మరియు తరాలను స్ఫూర్తిపరిచే సాంస్కృతిక రాయబారి. ఈ గౌరవంతో, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అసాధారణ సాధనలలో అద్భుత మైలురాళ్లను మాత్రమే కాకుండా వ్యక్తులను నిజమైన లెజెండ్‌లుగా చేసే మానవ విలువలు మరియు సేవలను గుర్తించే తన మిషన్‌ను బలపరుస్తుంది. భారతీయ సినిమాలో హీరోగా ఆయన అసాధారణ సేవలకు గుర్తింపుగా.. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, యూకే గోల్డ్ ఎడిషన్‌లో బాలకృష్ణ గారి చేరికను ఘనమైన గుర్తింపుగా, డబ్ల్యూబీఆర్, సీఈవో ఆగస్టు 30వ తేదీన హైదరాబాదులో స్వయంగా బాలకృష్ణకు అందించనున్నారు.



## కామ్రేడ్ సురవరం ఇక సెలవు..

- ముగిసిన సుధాకర్ రెడ్డి అంతిమయాత్ర
- ఆయన భౌతికకాయాన్ని మెడికల్ కళాశాలకు అప్పగింత
- నివాళి అర్పించిన తెలుగు రాష్ట్రాల సీఎంలు రేవంత్, చంద్రబాబు

**హైదరాబాద్, మహా:** కమ్యూనిస్టు దిగ్గజం సురవరం సుధాకర్‌రెడ్డి అంతిమయాత్ర ముగిసింది. తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాల అనంతరం మగ్దూం భవన్ నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర.. గాంధీ మెడికల్ కళాశాల వరకు కొనసాగింది. మగ్దూం భవన్ వద్ద గౌరవ సూచకంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. అంతిమయాత్ర ముగిసిన అనంతరం సురవరం భౌతికకాయాన్ని మెడికల్ కళాశాలకు ఆయన కుటుంబ సభ్యులు అప్పగించారు. అంతిమయాత్ర పొడవునా 'కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి అమర్ రహే' అంటూ సీపీఐ కార్యకర్తలు, నాయకులు నినాదాలు చేశారు. అంతిమయాత్రలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి నారాయణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. వివిధ పార్టీలకు చెందిన నేతలు హాజరయ్యారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సురవరం సుధాకర్‌రెడ్డి.. శుక్రవారం రాత్రి హైదరాబాద్ గచ్చిబౌలిలోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.

## బ్యాంకు లోన్లకు సిబిల్ స్కోరు తప్పనిసరి కాదు

### స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం



**న్యూఢిల్లీ:** బ్యాంక్ రుణాలకు సంబంధించి కేంద్రం కీలక ప్రకటన చేసింది. మొదటిసారి రుణం తీసుకునే బ్యాంకు రుణాలకు కనీస సిబిల్ స్కోరు అవసరం లేదని ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరీ లోక్‌సభ సమావేశాల్లో ఈ విషయాన్ని ధృవీకరించారు. మొదటిసారి దరఖాస్తు చేసుకునే వారికి క్రెడిట్ స్కోరు తక్కువ లేదా సున్నా ఉన్నప్పుడు బ్యాంకులు రుణ దరఖాస్తులను తిరస్కరించలేవని మంత్రి పేర్కొన్నారు. దీనికి సంబంధించి 2025, జనవరి 6 నాటి భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) మాస్టర్ డైరెక్షన్‌లో క్రెడిట్ సంస్థలకు సూచనలు జారీ అయ్యాయి. మొదటిసారి రుణం తీసుకునే వారి దరఖాస్తులను క్రెడిట్ హిస్టరీ లేని కారణంతో తిరస్కరించకూడదని సంస్థలకు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. అంతేకాకుండా రుణ దరఖాస్తులకు కనీస క్రెడిట్ స్కోర్ అనేది ఏమీ ఆర్‌బీఐ నిర్దేశించలేదని మంత్రి స్పష్టం చేశారు. అయితే, మొదటిసారి రుణగ్రహీతలకు సిబిల్ స్కోర్ తప్పనిసరి కాకపోవచ్చు, కానీ ఇప్పటికీ బ్యాంకులు ఆయా రుణ దరఖాస్తుల విషయంలో తగిన శ్రద్ధ వహించాలని, దరఖాస్తుదారుల గురించి తనిఖీ నిర్వహించాలని ఆర్థిక మంత్రిత్వ శాఖ కోరింది. ఈ తనిఖీలలో క్రెడిట్ హిస్టరీ, పేమెంట్ హిస్టరీ, ఆలస్యంగా చేసిన రీపేమెంట్లు, రుణాల సెటిల్మెంట్లు, రైటాఫ్ వంటి వివరాలను చూడాలని పేర్కొంది.

## దేవుడు మంచి డిజైనర్.. నేచర్ మంచి గురువు






(మొదటిపేజీ తరువాయి)

జీవశాస్త్రం, వైద్య రంగంలో ప్రకృతినే మనకు ఉత్తమ గురువుగా తీసుకోవాలని, మనం చేసే పరిశోధనల్లో తప్పులు చేయకుండా ముందుకు సాగాలని సూచించారు. కృత్రిమ మేధస్సు కూడా బయోడిజైన్‌కు మంచి ఉదాహరణ అని, సహజ మెదడును ఆధారంగా తీసుకుని మానవులు కృత్రిమ మెదడును సృష్టించారని తెలిపారు. "మేము తెలంగాణ రైజింగ్ 2047 అనే ప్రయాణాన్ని ప్రారంభించాం. 2034 నాటికి తెలంగాణను $1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి $3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే ఫార్మా, బయోటెక్, లైఫ్ సైన్సెస్, మెడ్‌టెక్ రంగాల్లో దేశంలో ముందంజలో ఉందని సీఎం తెలిపారు. సుల్తాన్‌పూర్‌లో 302 ఎకరాల్లో ఏర్పాటు చేసిన దేశంలోనే అతిపెద్ద మెడికల్ డివైసెస్ పార్క్‌లో 60కి పైగా దేశీయ, అంతర్జాతీయ కంపెనీలు పనిచేస్తున్నాయని చెప్పారు. డయాగ్నస్టిక్ పరికరాలు, ఇమేజింగ్ టెక్నాలజీలు, ఇంప్లాంట్లు, శస్త్రచికిత్స పరికరాలు, డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్‌లో పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు.

స్థానిక స్టార్టప్‌లు, ఎంఎస్ ఎంఈలు కూడా గ్లోబల్ కంపెనీలతో కలసి పనిచేస్తున్నాయని, ప్రభుత్వం పూర్తిగా మద్దతు ఇస్తుందని సీఎం రేవంత్ భరోసా ఇచ్చారు. అవసరమైన సహకారాన్ని అందిస్తామని, డేటా గోప్యతను కాపాడుతూ ప్రజల ఆరోగ్య సేవలకు కావాల్సిన సమాచారం అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా పన్నులు, యుద్ధాలు, వాణిజ్య పరమైన అడ్డంకులు కనిపిస్తున్నప్పటికీ, ఆవిష్కరణలకు తెలంగాణే సరైన వేదిక అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "మనందరం కలసి పనిచేసి మానవాళిని మరింత ఆరోగ్యంగా మార్చడానికి కృషి చేద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు.

## హనీఫ్‌కు అభినందన



తెలుగు యూనివర్సిటీ కీర్తి పురస్కార గ్రహీత, ప్రముఖ కవి, మహా పత్రిక సాహిత్య పేజీ నిర్వాహకులు హనీఫ్ ను ఎఎన్ఎన్ -మహా సీఈవో కంది రామచంద్రారెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. గతంలో సాహితీరంగానికి ఎన్నో సేవలు అందించిన హనీఫ్ ఇపుడు మహాపత్రిక సాహిత్యం పేజీని కూడా తనదైన శైలిలో నిర్వహిస్తూ సాహితీప్రియుల ప్రశంసలు అందుకుంటున్నారన్నారు. ఎఎన్ఎన్ ఛానల్ యాంకర్ నర్సయ్య తాత కూడా బిగ్ బాస్ అగ్ని పరీక్ష సీజన్ లో పాల్గొన్నారని అన్నారు. కార్యక్రమంలో బ్యూరో చీఫ్ గడ్డం కృష్ణమూర్తి, డిజిటల్ హెడ్ రాకేష్, కో ఆర్డినేటర్ రాంప్రసాద్, డెస్క్ ఇన్ చార్జ్ అజయ్, వివిధ విభాగాల కు చెందిన షరీఫ్, గురు, క్రాంతి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# తేల్చుకుందాం రా

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్.. ఉప ఎన్నికలకు వెళ్లే దమ్ము ఉందా?

**హైదరాబాద్, మహా :** పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి, దమ్ముంటే ఉప ఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. రేవంత్ తన 20 నెలల పాలనకు ఉప ఎన్నికలను రెఫరెండంగా భావించి ముందుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ఓటమి భయం పట్టుకుందని ఆయన వ్యాఖ్యానించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకున్నారని కేటీఆర్ ప్రశంసించారు. కాంగ్రెస్ నాయకుల బ్లాక్ మెయిల్ దందాల కోసమే హైడ్రా పని చేస్తుందని ఆరోపించారు. హైడ్రా అరాచకాలతోనే హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ పూర్తిగా కుప్పకూలిందని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అప్పుల కంటే ఎక్కువ అప్పులను కేవలం 20 నెలల కాలంలోనే చేసిన రేవంత్ రెడ్డికి, తాను చేసిన అభివృద్ధిని చెప్పుకునే దమ్ముందా అని కేటీఆర్ నిలదీశారు.

**అభివృద్ధి-సంక్షేమంపై బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలన పోలిక**

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని కేటీఆర్ అన్నారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్ లో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉండేవారని గుర్తు చేశారు. కేసీఆర్ సీఎం అయిన ఆరు నెలల్లోనే తీవ్ర విద్యుత్ సమస్యను పూర్తిగా పరిష్కరించి, ఇళ్లలో, షాపులలో కనిపించే ఇన్వర్టర్లు, జనరేటర్లను కనిపించకుండా చేశారని చెప్పారు. హైదరాబాద్ ను కులం, మతం, ప్రాంతం పేరు మీద రాజకీయాలు చేయకుండా, అన్నదమ్ములుగా ఏ పంచాయతీ లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపించామన్నారు. హిందూ ఆడబిడ్డలకు దసరా కానుకలు, ముస్లిం పేదలకు రంజాన్ తోఫాలు, క్రైస్తవులకు క్రిస్మస్ గిఫ్టులు ఇచ్చి పండుగలకు ప్రాధాన్యతనిచ్చినట్టు తెలిపారు. తెలంగాణకు గుండెకాయగా హైదరాబాద్ ను కేసీఆర్ మార్చారని, అందుకే 2023లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కాంగ్రెస్‌కు రాకుండా, మొత్తం గులాబీ జెండాకే నగర ప్రజలు ఓట్లేశారని అన్నారు.

**హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ వృద్ధి అతలాకుతలం**

హైడ్రా అరాచకాలతో హైదరాబాద్ నగర వృద్ధి అతలాకుతలమైందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్టీఎల్ లో సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి అక్రమంగా కట్టిన ఇంటిని కూల్చే దమ్ము హైడ్రాకు ఉందా అని ప్రశ్నించారు. పేదల ఇళ్లు కూలగొడుతున్న హైడ్రా, పెద్దల జోలికి మాత్రం వెళ్లడం లేదని మండిపడ్డారు. కూకట్ పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ హైడ్రా తన ఇల్లు కూల్చి వేస్తుందన్న భయంతో ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతల బ్లాక్ మెయిల్ దందాల కోసమే హైడ్రా పని చేస్తుందని ఆరోపించారు. పేదవాళ్ల కడుపు కొట్టడం, బిల్డర్లను బెదిరించడం, ఆర్ఆర్ టాక్స్ పేరుతో వసూళ్లు చేస్తున్నారని ప్రధానమంత్రి స్వయంగా చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు.

**బీఆర్ఎస్ పదేళ్ల పాలన వర్సెస్ కాంగ్రెస్ 20 నెలల పాలన**

బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో ఎన్నడూ రియల్ ఎస్టేట్‌లో నాయకులు వేలు పెట్టలేదని, కబ్జాలు, గూండాగిరి చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కానీ 20 నెలల్లోనే హైడ్రా పేరుతో కాంగ్రెస్ నాయకులు అరాచకం సృష్టించారని దుయ్యబట్టారు. కోర్టు ఆర్డర్ ఉన్నా కూడా పట్టించుకోకుండా పేదల ఇళ్లు కూల్చివేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్లలో రెండు లక్షల 85 వేల కోట్ల అప్పు చేస్తే, రేవంత్ రెడ్డి 20 నెలల్లోనే రెండు లక్షల 20 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు. కేసీఆర్ ఆ అప్పుతో హైదరాబాద్ లో 42 ఫ్లైఓవర్లు, అత్యాధునిక ఆసుపత్రులు, మురుగునీటి శుద్ధి కేంద్రాలు కట్టారని, కానీ రేవంత్ ఒక్క కొత్త బ్రిడ్జి కానీ, మోరీ కానీ కట్టిండా అని ప్రశ్నించారు. కేసీఆర్ 70 లక్షల మంది రైతు ఖాతాల్లో 70 వేల కోట్లు వేస్తే, రెండు లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ ఏం చేశారని నిలదీశారు. 200 ఉన్న పెన్షన్ ను కేసీఆర్ ప్రభుత్వం 2000 చేస్తే, రేవంత్ ఏం చేసిండని అడిగారు.

**ప్రజల కోసం కాదు, స్వార్థం కోసమే**

శేరిలింగంపల్లితో పాటు పార్టీ మారిన మిగతా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ప్రజల కోసం కాకుండా, తమ సొంత లాభం కోసమే కాంగ్రెస్ లోకి వెళ్లారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగానే ప్రజలకు మంచి చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి మళ్లీ గెలిచి చూపించాలని సవాల్ విసిరారు. ఉత్త టైంపాస్ ముచ్చట్లు చెబుతూ, ఒకరోజు కేసీఆర్ మీద, ఇంకోరోజు తన మీద కేసులంటూ రేవంత్ పిచ్చిగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ మహానగరానికి రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదని కేటీఆర్ తేల్చి చెప్పారు. నాయకులు మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను వదల్లేదని ఆయన ప్రశంసించారు.



# రాష్ట్రంలో గెలిచిన బీజేపీ ఎంపీలు దొంగ ఓట్లతోనే..

- బండి సంజయ్ కూడా అంతే.. దొంగ ఓట్లు లేకుంటే గెలిచే సీన్ లేదు
- బీసీలకు అన్యాయం చేస్తుంటే ఆయన ఎప్పుడైనా ప్రశ్నించారా?
- బీఆర్ఎస్ మూడు ముక్కలైంది.. నాలుగో ముక్క కోసం ఇంకోరు ఎదురుచూస్తున్నారు
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు
- కరీంనగర్‌లో రెండో విడత జనహిత షురూ.. పాల్గొన్న మీనాక్షి, పొన్నం, వివేక్, అడ్లూరి



**కరీంనగర్, మహా:** తెలంగాణలో బీజేపీ గెలిచిన 8 ఎంపీ సీట్లు దొంగ ఓట్లతో గెలిచినవేనని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం కరీంనగర్‌లో రెండో విడత జనహిత పాదయాత్ర ప్రారంభించారు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆధ్యక్షతన ప్రారంభమైన ఈ పాదయాత్రలో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. మన భవిష్యత్ కోసమే ఈ జనహిత పాదయాత్ర అని, ప్రజల కష్టాలు తెలుసుకోవడానికే ఈ పాదయాత్ర చేపట్టామని తెలిపారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కూడా దొంగ ఓట్లతోనే గెలిచారని, వాస్తవానికి కరీంనగర్‌లో బండి సంజయ్ గెలిచే ఫేస్ కాదని హాట్ కామెంట్స్ చేశారు. బండి సంజయ్ తెల్లారి లేస్తే బీసీ అని చెప్పుకుంటారని, మరి బీసీ రిజర్వేషన్ల కోసం ఆయన ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్‌ని తొలగిస్తే ఒక బీసీగా తాను గొంతెత్తానని.. ఒక బీసీ బిడ్డను అధ్యక్ష పదవి నుంచి ఎలా తొలగిస్తారని బీజేపీని ప్రశ్నించానని గుర్తు చేశారు.

**బీఆర్ఎస్ పై సంచలన వ్యాఖ్యలు..**

ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తుంటే బండి సంజయ్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. భవిష్యత్ బీసీ తరాలకు ఒక బీసీ బిడ్డగా బండి సంజయ్ అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. మేం దేవుడిని నమ్ముతాం కానీ దేవుడి పేరుతో ఎప్పుడూ ఓట్ల అడగలేదని బీజేపీపై ఫైర్ అయ్యారు. ఎన్నికలప్పుడు దేవుడు.. గెలిచిన తర్వాత హిందూముస్లిం గొడవలు పెట్టి పబ్బం గడుపుతారని కమలం పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఒక్కసారి మాట ఇస్తే తప్పకుండా నెరవేర్చి తీరుందన్నారు. రాష్ట్రంలో ఎన్నో అద్భుత పథకాలు కాంగ్రెస్ అమలు చేస్తోందని, రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తారని కలలోనైనా ఊహించామా అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలు కూడా సన్న బియ్యం అన్నం తినాలనే ఉద్దేశంతో రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ఇక, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని, ఆ పార్టీ రాష్ట్రంలో లేదన్నారు. రాష్ట్రంలో అక్కడక్కడ ఉన్నది మత పిచ్చి పార్టీ బీజేపీ మాత్రమేనని పీసీసీ చీఫ్ హాట్ కామెంట్స్ చేశారు.

# సోషల్ మీడియా డబుల్ ఎడ్జ్ స్వోర్డ్

## అది శత్రువుపై ప్రయోగించాలి తప్ప, మనలో మనపై కాదు

### ఓటమి భయంతో కాంగ్రెస్ పంచాయతీ ఎన్నికలు పెట్టడం లేదు

### ఐటీ, సోషల్ మీడియా వర్క్ షాప్‌లో ఎంపీ ఈటల కీలక వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి)



అది శత్రువుపై ప్రయోగించాలి తప్ప, మనలో మనమే విభజన చేసుకోవడానికి వాడకూడదన్నారు. సోషల్ మీడియా వారియర్ల చేతిలోని మొబైల్ ఫోన్, వారి మెదడు ఎఫెక్టివ్‌గా పనిచేస్తేనే ఫలితం వస్తుందన్నారు. అసెంబ్లీ, జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామపంచాయతీలు ఇవన్నీ సమగ్రంగా పనిచేస్తేనే నిజమైన గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందని ఈటల పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 73, 74 ప్రకారం స్థానిక సంస్థల అభివృద్ధి కొనసాగించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఓటమి భయంతో జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు.

**కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తోంది..**

రాష్ట్రంలో మొన్నటిదాకా పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వంలోని చీకటి అధ్యాయం ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదు. ఈ పరిస్థితుల్లో ప్రజలందరూ చౌరస్తాలో ఉన్నారు. వారికి మార్గదర్శనం చేయాల్సిన బాధ్యత సోషల్ మీడియా, మీడియా మీదే ఉందని వెల్లడించారు. గ్రామాల్లో రోడ్లు, శ్మశానవాటికలు, అంగన్‌వాడీ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, రైతు వేదికలు ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నిర్మాణమయ్యాయని ఎంపీ ఈటల వెల్లడించారు. కానీ "సొమ్ము ఒకరిది, సోకు ఒకరిది" అన్నట్లు, కేంద్రం ఇచ్చిన నిధులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ తమవిగా చెప్పుకుంటున్నాయని విమర్శించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ కింద కూడా కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తోంది. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయి. అందుకే అభివృద్ధి కొనసాగాలంటే, రానున్న ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి ఓటు వేయాలనీ మీరందరూ గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరుతున్నానని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు.



# బీసీ బిల్లు ఆమోదించేలా చూడండి!

### కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసిన స్పీకర్ గడ్డం ప్రసాద్

(మొదటిపేజీ తరువాయి)

ఈ భేటీలో, రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఇంకా ఆమోదించకపోవడాన్ని ఆయన అభిప్రాయపడ్డారు. బిల్లు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండటం వల్ల ఆ వర్గాలకు న్యాయం ఆలస్యం అవుతోందని స్పీకర్ వివరించారు. ఇదే విషయంపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి మీతో సమావేశమై చర్చించారని కూడా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అమిత్ షాకు గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇది అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని ఆయన స్పష్టం చేశారు. స్పీకర్ వినతిని గమనించిన అమిత్ షా, బీసీ రిజర్వేషన్ల బిల్లు అంశాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చినట్లు సమాచారం. దీంతో బీసీలకు రిజర్వేషన్ల అమలుపై కీలక పురోగతి సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.



# నాలాగా పనిచేసే ఎమ్మెల్యే దొరకడం కష్టం

- రూపాయి లంచం తీసుకున్నట్లు నిరూపిస్తే పదవికి రాజీనామా చేస్తా
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాట్ కామెంట్స్

**హన్మకొండ, మహా:** ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరు కుళ్లుకున్నా తన పని తాను చేసుకుపోవడమే తనకు తెలుసని స్పష్టం చేశారు. పని చేయని వారు దొంగలాగ పారిపోతారని, తాను పని చేశాను కాబట్టే ఇక్కడ నిలబడి మాట్లాడుతున్నానన్నారు. అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ప్రజలకు సూచించారు. ఆదివారం జిల్లాలోని ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న కడియం శ్రీహరి మాట్లాడుతూ.. 'నాలాగ పనిచేసే ఎమ్మెల్యే దొరకడం కష్టం. నేను ఒక్క రూపాయి లంచం తీసుకున్నట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. అవినీతికి కాకుండా అభివృద్ధికి సహకరించండి' అని ప్రజలకు పిలుపునిచ్చారు.



# గణపతుల ఆగమనం

## వేడుకకు హాజరైన ఎంజీఆర్

**ఖైరతాబాద్ :** ఖైరతాబాద్ నియోజకవర్గం శ్రీ విగ్నేశ్వర హవెన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుడి ఆగమన వేడుకకు ఖైరతాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానికులతో కలిసి గణనాథుడిని ఉత్సాహంగా స్వాగతించారు.

# రాష్ట్రంలో మద్యం ఫుల్.. మందులు నిల్

- గ్రామాలంతా అయోమయం, గందరగోళం అయిపోయాయి
- డెంగ్యూతో మరణించిన మహేష్, శ్రావణ్ మరణాలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలే
- మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు



**సిద్దిపేట, మహా:** ప్రభుత్వ వైఫల్యం వల్లే గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. గ్రామపంచాయతీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా డబ్బులు లేవన్నారు. చెత్త సేకరణ చేసే దిక్కులేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఒక్కరోజైనా పారిశుధ్యంపై సమీక్ష చేయలేదని ధ్వజమెత్తారు. విషజ్వరాల బారినపడి ప్రజలు అప్పుల పాలవుతున్నారని చెప్పారు. గ్రామ పంచాయతీల నిర్వహణకు కేసీఆర్ ప్రభుత్వం రూ.300 కోట్లు ఇచ్చేందని, రేవంత్ 10 పైసలైనా ఇవ్వలేదని చెప్పారు. సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తిమ్మాపూర్‌లో కొనతం మహేష్ (34), న్యాయని శ్రావణ్ కుమార్ (16) డెంగ్యూ బారినపడి మరణించారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబాలను హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. 'కొనతం మహేష్, న్యాయని శ్రావణ్ కుమార్ డెంగ్యూతో మరణించడం బాధాకరం. గ్రామంలో దాదాపు 60 కుటుంబాల వారు డెంగ్యూతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. అనేకమంది ప్రైవేట్ ఆస్పత్రిలో డబ్బులు పెట్టి వైద్యం చేసుకునే పరిస్థితి వచ్చింది. కేసీఆర్ ప్రభుత్వంలో పల్లె ప్రగతి కార్యక్రమం చేసి ఊరురా ట్రాక్టర్ ట్రాలీ ఇచ్చి ప్రతి నెల గ్రామపంచాయతీకి నిధులు ఇచ్చేది. నేడు పంచాయతీ సెక్రెటరీలు అప్పుల పాలై సమ్మె ప్రకటించే పరిస్థితి వచ్చింది. గ్రామపంచాయతీ వర్కర్లకు జీతాలు రావడం లేదు. గ్రామపంచాయతీలో దోమలకు స్ప్రే చేద్దామన్నా, బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నా డబ్బులు లేవు. ట్రాక్టర్లలో డీజిల్ పోయడానికి డబ్బులు లేవు. చెత్త సేకరణ జరగడం లేదు. గ్రామాలంతా అయోమయం, గందరగోళం అయిపోయాయి. ఊర్లకు ఊర్లు మంచాన పడుతున్నాయి. వైరల్ ఫీవర్‌లకే అప్పుల పాలై ప్రజలు రూ.లక్షల్లో ఖర్చు చేసే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వ దవాఖానలపై ప్రజలకు నమ్మకం పోయి, వైద్యం కరువైపోయి ప్రైవేట్‌లో లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. రేవంత్ రెడ్డికి మాటలు ఎక్కువ చేతలు తక్కువ.. ఎక్కడైనా ముఖ్యమంత్రి పర్యటించారా? కనీసం పారిశుద్ధ్యంపై సమీక్ష నిర్వహించారా?. బీఆర్ఎస్ ప్రభుత్వం దోమలు రాకుండా రాష్ట్రమంతా స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. పల్లెల్లో ప్రజలు, హాస్టళ్లలో విద్యార్థులు ఆసుపత్రుల పాలయ్యారు. రైతులు రోడ్లపై పడ్డారు.. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే మేల్కొని గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయాలి. గ్రామపంచాయతీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి విష జ్వరాలు రాకుండా కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పట్టణాల్లో, గ్రామాల్లో కనీసం మోరీలు బాగుచేసే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. గ్రామ పంచాయతీల నిర్వహణపై చర్చకు ప్రభుత్వం సిద్ధమా అని నేను అడుగుతున్నా. కేసీఆర్ ఉన్నప్పుడు నెలకి రూ.300 కోట్లు గ్రామపంచాయతీలకు ఇచ్చేవారు. రేవంత్ రెడ్డి కనీసం పది పైసలైన ఇచ్చాడా?. మీ ఇంటలిజెన్స్ నెట్‌వర్క్ ఏం చేస్తున్నది. ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టడమే తప్ప ప్రజల ఇబ్బందులను మీకు చెప్పడం లేదా. నీ పాలన ఎంతసేపూ ప్రతిపక్షాలపై కుట్రలు, కేసీఆర్ ఇబ్బందులు పెట్టడమే తప్ప నువ్వు చేసింది ఏముంది. యూరియా బస్తాల కోసం రైతులు మబ్బుల మూడు గంటలకు క్యూలో నిలబడే పరిస్థితి వచ్చింది. యూరియా బస్తాలు దొరకడం లేదు. కానీ ఏ ఊరికి పోయినా బెల్ట్ షాపులు మస్తు ఉన్నాయి. మందు మాత్రం ఫుల్లు.. యూరియా మాత్రం నిల్లు. మండలానికి వైన్ షాపు, బార్ షాపు పెడతాడట. కానీ దావఖానలో ప్రజలకు మందులు లేవు. రైతులకు యూరియా సంచులు లేవు. తులం బంగారం దేవుడెరుగు కానీ యూరియా బస్తాలే బంగారం అయ్యాయి. ఒకప్పుడు కేసీఆర్ ప్రభుత్వంలో 26వేల మెట్రిక్ టన్నుల యూరియాను తెచ్చి స్టాక్ పెట్టాం. ఇప్పుడు కనీసం 3 వేల మెట్రిక్ టన్నులు కూడా రాలేదు. కేసీఆర్ ఉన్నప్పుడు ఊరికే లారీలు వచ్చేది. యూరియాని అక్కడే అందించే వాళ్లం. రేవంత్ పాలన రైతులకు కాలరాత్రులను మిగిల్చింది. యూరియా కోసం జాగారాలు చేసే పరిస్థితి ఏర్పడింది. ఒక యూరియా బస్తా దొరికితే లాటరీ దొరికినట్టు అనుకునే పరిస్థితి వచ్చింది.' అని అన్నారు.


# ఉద్యోగావకాశం

పత్రికా రంగంలో నూతన ఒరవడి సృష్టిస్తున్న

# మహా పత్రికకు

(RNI NO: APTEL/2003/09316)

ఏపీ, తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు జిల్లాల వారీగా

# స్టాఫ్ రిపోర్టర్లు కావలెను





WWW.EPAPER.MAHAADAILY.COM

ఆసక్తి గల వారు సంప్రదించండి

MAHAAPATRIKA@GMAIL.COM,

9550159679, 9000141919

# ఒక యుద్ధ కవిత్వం గెర్నికా..

పుస్తక సమీక్ష

ఇటీవల ఈనాటికవి కరిపె రాజకుమార్ వెలువరించిన వచన కవితా సంపుటి గెర్నికా. కరిపె రాజకుమార్ ఈ వరకే వనఝరి, స్వేచ్ఛా గానం, unsung Adilabad, ఆజాది లాంటి కవితా సంపుటాలు వెలువరించారు. నిరంతర రచనా వ్యాసంగిగా కొనసాగుతుంటారు. ఇప్పుడు గెర్నికా అనే ప్రతీకాత్మక కవితా సంపుటం మన ముందుకు తెచ్చారు. ఈ సంపుటానికి ఆయన రాసుకున్న ముందుమాటలో ఆయనే చెప్పారు. "గెర్నిక అనేది ఒక వర్ణ చిత్రం. రెండో ప్రపంచ కాలంలో 193545 లో పాబ్లో పికాసో అనే ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు గీసింది. అయితే ఒక కవితా సంపుటికి వర్ణ చిత్రపు నామకరణం ఏమిటి ? అనేది కొంతమంది యుద్ధ సందేహం. సగం ఎద్దు, సగం మనిషిగా కనిపించే గ్రీకు పురాణాలలోని మినోటర్ పికాసోను చిట్టచివరి వరకు ఆకర్షించాడు. పికాసో ఆ రాక్షసుని క్రౌర్యానికి అహంకారానికి ప్రతీకగా గ్రహించారు. మానవుని పాశవిక ప్రవృత్తికి అది చిహ్నం." దానిని ." దానిని గెర్నికా కవితలో వాడుకున్నాడు.

కరిపె ఈ ప్రతీకాత్మక చిత్రాన్ని తన సంపుటానికి శీర్షిక కూడా అయింది. తల్లి గర్భంలో ఉన్నప్పటి నుంచి మానవుని సమస్త జీవితానుభవం యుద్ధమే. కరిపె రాజకుమార్ ఈ యుద్ధాన్ని అనేక కోణాల నుంచి దర్శించాడు. యుద్ధం ఏ రూపంలో ఉన్నా అది వినాశ హేతువే . అయినా అన్యం పుణ్యం ఎరుగని చిన్నారుల మీద, యువతీ యువకుల మీద, ముసలి వాళ్ళ మీద, వెరసి సమస్త మానవజాతి మీద తీవ్ర ప్రభావం చూపెడుతుంది. భవిష్యత్ తరాలకు ఏమి మిగలని దుస్థితి తెస్తుంది. కరిపె రాజకుమార్ ఈ సంపుటిలో ఇదే వస్తువుగా కొనసాగింది.

ఆయన మొదటి కవిత నిప్పులోసుకుంటోంది. నీళ్లు పోసుకోవాలి అనే ఒక తెలుగు జాతీయం మనకుంది. తెలంగాణలో దీన్ని స్త్రీ గర్భం ధరించినప్పుడు వాడుతారు. కరిపె రాజకుమార్ ఈ జాతీయాన్ని తన కవితలో కొత్త అర్థం స్ఫురింపజేస్తూ ఉపయోగించాడు. ఈ కవితలో ఒకచోట ఆయన ఇలా అంటారు.

అగ్నిని గాలిని జోడెడ్లుగా చేసి
అనూరుడు పగ్గాల్ని
వడి వడిగా అదిలిస్తున్నాడు
నిప్పుల రవ్వల్ని

పేరుతోపాటుపై పంక్తులను జాగ్రత్తగా పరిశీలిస్తే ఈ కవిలోని fire అర్థమవుతుంది. అనూరుడు ఎవరు? అవయవహీనుడైన ఒక దివ్య పురుషుడు. ఊరువులు అనగా తొడలు. అనూరుడు అంటే తొడలు లేకుండా పుట్టినవాడు. మానవీకరించిన పక్షి పురాణాలలో ఆయనకు తల్లి. సవతి పైన ద్వేషంతో ఆమె చేసిన తప్పు వల్ల అతను అట్లా పుడతాడు. అతను సూర్యుని రథసారథిగా నియమించబడి నడవాల్సిన అవసరం లేకుండా కొనసాగుతాడు. ఈ కవితలో ఆయనకు జోడెడ్లు ఏవి? అగ్ని, మరియు గాలి. నిప్పు రవ్వల పగ్గాలు

ఆయనవి. ఈ image లో కవి చెప్తున్నది ఏమిటి? వర్తమాన స్థితిలోని అగ్నిని. ఉన్మాదాన్ని. కవిత అంతా చదువుకుంటూ పోతే వర్తమాన విషాదాన్ని ఆయన చిత్రించిన తీరు అబ్బురం కలిగిస్తుంది. ఈనాడు కవిత్వం రాసే ఏకవైనా సమాంతర తాత్విక నేపథ్యం ఒడిసి పట్టుకోవాల్సిందే. బహుళపక్షంగా అంటే ప్రజాస్వామికంగా ఆలోచించవలసిందే. ఆయన నీలి కలువనై స్ఖలిస్తా అన్న పోయం శీర్షికే ఎన్నో అంశాలకు ప్రాతినిధ్యం వహించే ప్రతీక. కలువ సాధారణంగా స్త్రీ వాచకం. నీలి శృంగారానికి చిహ్నం. ఈ కలువ స్ఖలించింది. ఇది ఒక Paradox. ఈ Paradox సమాజాన్ని మన ముందు నిలబెడుతూనే కవి కర్తవ్యాన్ని విప్పి చెప్పింది.

చావు కత్తి అంచు మీద నిలబడి
కడ గంటా కన్నీటి సముద్రమై కలబడతా...
ఏకగవాక్ష ఏకునాదాన్ని ఎండగడుతూ
బహుళపక్ష ఏకు దారాలతో ముడిపెడుతూ.....

ప్రతి దినం ప్రజాపక్షమై పరిమళిస్తా

ఏ సంస్కృతిలోనైనా భోజనం చాలా ప్రధానమైనది. అన్ని వర్గాల ప్రజలు వాళ్ళు చేసే భోజనం, ప్రాంతాన్ని బట్టి, సామాజిక వర్గాన్ని బట్టి, కాలాన్ని బట్టి వేరు వేరుగా ఉంటుంది. అది నలుగురితో పంచుకోవడం, కలిసి తినడం గొప్ప అనుభవం. కరిపె ఈ వివిధ రకాలైన భోజనాలను చాలా ఆసక్తికరంగా చిత్రిస్తారు.

నిప్పును అప్పు తెచ్చి
కణికల మీద మాడ కాల్చి
కూరగాయను రోట్లో వేసి
మసాలా దినుసులను దట్టించి దంచి
పొగలుగక్కే అన్నంలో కలుపుకొని
ఆబగా ఆరగిస్తుంటే
ఆహా ఏమి రుచి, తినరా మైమరచి

ఈ వాక్యాలన్నీ మనకు పొడిపొడిగానే కనిపిస్తాయి. కాని భోజన సంస్కృతిని తరచి ఆలోచిస్తే అందులో వైవిధ్యం మనకు అర్థమవుతుంది. ఈ మొత్తం కవిత ఈ విధంగానే చమత్కారంగా సాగుతుంది. చమత్కారం వెనుక మానవ జీవన సంస్కృతి, అందులోని వైవిధ్యం మన కన్నుల ముందు నిలబడుతుంది.

బియ్య మహిళా సంఘామే
సుందర గత్తేయ బోయనే రొడ్డ
అటు పుటు రటు
ఆంధ్రీ కుమారో తలవేతి

కవితలో ప్రారంభ పాదాలు ఉద్యోతనుని కువలయ మాల గ్రంథం నుంచి తీసుకున్నారు. ఇది క్రీస్తు శకం 8వ శతాబ్దపు ప్రాకృత గ్రంథం. బోయనే రొడ్డే అనగా భోజనప్రియులు అటు అనగా చదును ఇటు అనగా స్వారీ చేయడానికి లేక తొక్కడానికి రటు అనగా అరచు. సందర్భానికి తీసుకున్న వస్తువుకు సరిపోయే ఈ పాదాలతో కవిత ప్రారంభించడం ఒక నూతన ప్రయోగం. దీనితో రాజకుమార్ ఒక కొత్త effect సాధించారు.

కడెం వాగు ఒక జీవనాధారం. ఇది తెలంగాణ కాశ్మీరం లాంటి ఆదిలాబాద్ లో ఉంది. నిర్మల్ లో 25వేల హెక్టార్ల భూమికి నీరు పారించడం గోదావరి ఉపనది మీద కట్టిన ఈ ప్రాజెక్టు ముఖ్య




ఉద్దేశం. ఈ కవి దృష్టి ఈకడెం మీద పడనే పడింది. ఈయనను దాశరథి ఆవహించాడు. దాశరథి మంజీరా మీద రాసిన లాంటి పోయెమ్ రాజకుమార్ రచించారు.

ఏ ఒంటి చెమట చుక్కవో
ఏ కంటి భాష్ప ధారవో
మా అరుగు అత్తరుగ మారి
అమృత సిరులు కురిపించినావు
ఈ పోయెమ్ లో ఒకచోట అంటాడు
పొడవాటి నీలాల కురులు

జగతి పాయలై జగమెల్ల విలసిల్లే......

నీలాల కురులు లేక నీ.... లాల కురులు కవి చమత్కారం ఈ పద ప్రయోగంలో గమనించవచ్చు.

పోయెమ్ కడకు గోదావరిలో లయమై పునర్జన్మ పొందావు అని ముగుస్తుంది. గోదావరిలో లయం కావడం సరే... దాని పునర్జన్మగా వర్ణించడమే ఈ కవి ప్రతిభ.

నెలవంకకు నెమలిపింఛాన్ని పొదివి, నెర్రెలు బారిన నెలకూనకు చనుబాలిచ్చే చైతన్య మాతలు, ప్రతి పున్నమి మొలక పుత్తడి పూవై పూయడం, కాలానుగుణంగా మారడం కాదు కాలాన్ని అనుగుణంగా మార్చుకోవాలి, ఇలాంటి కవితాత్మకమైన వాక్యాలెన్నో ఈ సంపుటంలో దొరుకుతాయి. యుద్ధ చిత్రీకరణ, విషాద వాతావరణం ఉన్నాయనుకున్న ఈ సంపుటిలో ముగింపు వచ్చేసరికి క్రమంగా ఆశావాదం చోటు చేసుకుంది . ఇంకెంతకాలమని? వీర గల్లులమై విస్తరిద్దాం, కేవల వ్యాసంగానికే కాక, వెదురువనం మరలా పుష్పిస్తుంది, లాంటి కవితలన్నీ కవిలోని ఆశావాదాన్ని ఆవిష్కరించేవే.

కరిపిరాజకుమార్ అక్కడక్కడా ప్రయోగించిన పదబంధాలు విలక్షణత్వంతో ఉంటాయి. అక్కడక్కడ కొత్త అర్థాన్ని స్ఫురింపిస్తాయి. అవిస్మృత స్మృతి కావ్యం, గుణపాఠాల గునపం, పథ్య భోజన సిరి పళ్ళెం, కదిలే కంకాళం, ఇవేకాక హత్యాచారం, శాక్తకి లాంటి Niologism కూడా ఆయనలో కనిపిస్తుంది.

కరిపె కవిత్వం తెలంగాణ కాశ్మీరంలాంటి ఆదిలాబాద్ మూలాల నుండి వచ్చింది. ఆయన కవిత్వం చదవడమంటే సమాంతర సమాజాన్ని స్పృశించడమే కాదు. ఆదిలాబాద్ ప్రకృతిలో విహరించడం కూడా.

**- కాంచనపల్లి గోవర్ధన్ రాజు.**
**9676096614**

**రచనలకు ఆహ్వానం**

సాహిత్య పేజీ కోసం కవులు, రచయితల నుండి కథలు, కవిత్వం, సాహిత్య వ్యాసాలు, పుస్తక సమీక్షలు మొదలైనవి..

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp 9247580946

**పుస్తక సమీక్షల కోసం...**

తమ కొత్త పుస్తకాలను రెండు ప్రతులను ఈ దిగువ చిరునామాకు పంపించగలరు.
43/A, MLA Colony, Road No. 12,
Banjara Hills, Hyderabad. Telangana- 500034.

2020వ సంవత్సరం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత

# వ్యంగ్యం, అధిక్షేపం..

## రెండూ ఆమె కవిత్వ లక్షణాలు



అనామిక

మనిషి చేతికి ఉన్న వేళ్ళలో చిటికెన వేలికి పక్కన ఉన్న వేలు ను అనామిక అంటారు.ఒకప్పుడు శివుడు ఈ వేలితోనే బ్రహ్మదేవుడి శిరస్సు ఖండించాడట. అందుకని అది అపవిత్రం అయిపోయింది అని హిందూ పురాణాలు చెప్తాయి. కనుక యజ్ఞ యాగాది కార్యక్రమాలలో దీనిని పవిత్ర పరచటానికి దర్భతో చేసిన పవిత్రాన్ని ఈ వేలికి చుడతారు. ఈ వేలు పేరు కూడా ఎత్తకూడదు, అది అశుభం అని హిందువుల విశ్వాసం. పేరు లేనిది కాబట్టి అనామిక అయ్యింది. కానీ అనామిక అన్న పేరు పెట్టుకుని ఒక కవయిత్రి హిందీ సాహిత్యం లో చరిత్రను తిరగ రాసింది. 2020 లో "టొక్రి మే దిగంత్:తేరి గాథ 2014" అనే తన కవిత్వ సంపుటి కి కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డును గెలుచుకుని హిందీ సాహిత్యం లో సాహిత్య అకాడెమీ అవార్డు పొందిన మొదటి ఉమెన్ పోయెట్ గా చరిత్ర సృష్టించింది. అనామిక అంటే అనామకం కాదు అని నిరూపించింది.

**బ్రిటిష్ సామ్రాజ్యంలో లాగా**
**ఆ ఇంట్లో రవి అస్తమించడు**
**మండే సూర్యుడు కనీసం**
**విశ్రాంతి కూడా తీసుకోడు**

అంటూ విట్ నూ పన్ నూ తన ఆయుధాలుగా చేసుకుని హిందీ కవిత్వ రంగం లో స్త్రీవాద కవిత్వాని కి పర్యాయ పదంగా మారిన అనామిక 1961 ఆగస్టు 17 న బీహార్ లోని ముజఫర్పూర్ లో జన్మించింది. తండ్రి శ్యాంనందన్ కిషోర్ ప్రసిద్ధ హిందీ కవి, ఆమెకు "కవిత్వంలో మొదటి గురువు". కూడా! అనామికా ముజఫర్‌పూర్, లక్నో మరియు ఢిల్లీ విశ్వవిద్యాలయాలలో చదువుకుంది. ఆమె పిహెచ్‌డి థీసిస్ ""Donne Criticism through the Ages," పోస్ట్‌డాక్టోరల్ పరిశోధన "యుద్ధానంతర అమెరికన్ మహిళా కవయిత్రులలో ప్రేమ మరియు మరణం యొక్క చికిత్స". ఆమె ప్రస్తుత "సమకాలీన బ్రిటిష్ మరియు హిందీ కవిత్వం లో మహిళల తులనాత్మక అధ్యయనం" అనే అంశం మీద పరిశోధన చేస్తున్నారు.

అనామిక బాల్యం లో చాలా ఒంటరితనాన్ని అనుభవించింది. తండ్రి లైబ్రరీలోని పుస్తకాలు మాత్రమే ఆమెకు తోడుగా ఉండేవి. ఈ పుస్తకాలను చదవడం, అలా చదవడం ద్వారా మనసులో కలిగే ఊహలకు రూపాన్ని ఇస్తూ ఒక భ్రమాత్మక ఆవరణ లో గడపడం, తన సొంత అత్తమ్మలు క్లాస్‌మేట్స్, బాధల్లో వున్న ఇతర మహిళలను వినడం స్త్రీల గురించి తన అవగాహనను రూపొందిచుకున్నది , స్త్రీల కథలు , బాధలు సిల్వియా ప్లాత్, అన్నే సెక్స్టన్, మార్జ్ పియర్సీ, టోనీ మోరిసన్ , ఆలిస్ వాకర్ వంటి సృజన కారుల రచనలను అధ్యయనం చేసిన తర్వాత ఆమె సామాజికంగా ఒక చట్రం లో నిలచిన స్త్రీత్వాన్ని ఆ చట్రం నుండి విడదీయడం ఇది ఇలా ఎందుకు వున్నది అని ప్రశ్నించడాన్ని నేర్చుకుంది. ఆ అనుభవాలు, ఆలోచనలు, ఊహలు అన్నీ ఆమె కవిత్వం గా రూపు దిద్దుకున్నాయి. ఇప్పటివరకూ ఆమె ఎనిమిది కవితా సంకలనాలు, ఏడు నవలలు మరియు నాలుగు విమర్శనాత్మక రచనలు చేసింది. అనామిక యొక్క కవిత్వం రాజకీయ అవగాహన, స్వీయపరిశీలన ల సంక్లిష్టమైన సమ్మేళనం. సామాజికంగా ఒక ఛత్రం లో ఒక ఛత్రం కింద నిర్మితమైన స్త్రీత్వం లోతుల గురించిన అలుపెరగని పరిశోధన, మానవ సంబంధాల అనేకానేక పరాన్ముఖ కోణాలను సమన్వయము చేస్తూనే ఘర్షణ పడే ఒక సంక్లిష్టమైన కవిత్వం ఆమెది. అనామికది సాధారణ నిరసన కవిత్వం కాదు. తన కవిత్వం లో తాను వ్యక్త పరిచే స్త్రీవాదంకానీ మానవ హక్కుల ఆందోళనలు కానీ చాలా సూక్ష్మమైనవి, సంక్లిష్టమైనవి. ఒక పక్క మానవ జీవితం లో నీతి కి సంబంధించిన ద్వంద్వ ప్రమాణాలను ప్రశ్నలరూపం లో ఎత్తి చూపే సామర్థ్యం చాలా ఆచరణాత్మకంగా కనిపిస్తుంది.

మనది ఒక ప్రత్యేకమైన మిశ్రమ సంస్కృతి. మన కంటూ ఒక స్వంత నైతిక భౌగోళికం ఉంది. ఇక్కడ దేవుళ్ళు, దయ్యాలు,, జంతువులు పక్షులు, వృక్షజాలం , జంతుజాలం, అతి చిన్న కీటకాలు కూడా ఒక వింత స్నేహంలో దాదాపు ఒకే పైకప్పు క్రింద కలిసి నివసిస్తాయి . మహిళలు, చెట్లు , నదులు, దేవుళ్ళు , దయ్యాలతో కూడా మాట్లాడుతారు. వాటిని పూజిస్తారు. అంతేకాదు వాటితో పోరాడుతారు కూడా! అవే అణచివేతలు, విపత్తులను ఎదుర్కొంటారు కూడా ! కుల, వర్గ విభజనలు ఉన్నప్పటికీ, అతీంద్రియ, మానవ అంశాలు ఒకే కుటుంబంగా ఉద్భవిస్తాయి. మనుషులు మరీ ముఖ్యంగా మహిళలు నిరంతరం ఉల్లాసమైన ప్రేమ పూరిత ద్వేష సంబంధం ఒత్తిళ్లలో పనిచేస్తారు . ఇది మహిళలకు ఒక ప్రత్యేకమైన భాషా శక్తిని ఇస్తుంది.

నేను నా మాస్టర్స్ కోసం ఢిల్లీకి వచ్చినప్పుడు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళలు ఒకే ఒక 'గుడ్ గర్ల్' సిండ్రోమ్‌తో బాధపడుతున్నారని గ్రహించాను. కానీ ఒక మార్గం ఉంది! నేను సిల్వియా ప్లాత్, అన్నే




సెక్స్టన్, మార్జ్ పియర్స్, టోనీ మోరిసన్, ఆలిస్ వాకర్ మరియు ఇతరులను చదివినప్పుడు, 'గౌరవనీయత' మరియు 'గౌరవప్రదమైన బాధ' అనే భావనలు నన్ను ఆకర్షించాయి. కనుకే కనీసం సెన్సార్‌షిప్ యొక్క వివిధ పొరల నుండి దూరంగా ఉండటానికి నా వంతు ప్రయత్నం చేస్తున్నాను. నిజం చెప్పాలనే కోరిక, కానీ "దానిని ఏటవాలుగా చెప్పండి" అన్న ఎమిలీ డికిన్సన్ వాక్యం నన్ను నడిపిస్తున్నది అనే అనామిక కవితను నడిపించే భిన్నంగా ఉంటుంది. సాంప్రదాయకమైన పద్ధతి లో అది వొదగదు. కవిత తరచూ ఒక దిశలో నడుస్తూ అకస్మాత్తుగా మరొక వ్యతిరేక దిశగా మళ్లుతుంది.పాఠకుడిని అతడి ఊహకు అందని అనూహ్యమైన గమ్యస్థానానికి చేరుస్తుంది.

ఉదాహరణకు, 'దలై లామా' అనే కవిత. ఒక సాధారణ ఆధ్యాత్మిక గురువు ఒక అసాధారణ రాజనీతిజ్ఞుడి చిత్రణగా ప్రారంభమై, టిబెట్ కి సంబంధించిన ప్రజాదరణ పొందిన నూడుల్స్ చౌ మీన్, ఇంటీరియర్ వాచ్ డాగ్ లాసా ఆప్సోలు లను సెటైరికల్ గా పరామర్శించి, అకస్మాత్తుగా కుల వ్యవస్థ పైని నిజ ధ్యానంతో ముగుస్తుంది. ఇలా సమకాలీన హిందీ కవిత్వం లో ఆమె తప్ప మరొకరు ఎవరూ రాయలేరు

బెజగహ్ శీర్షికన ఆమె రాసిన కవిత కూడా స్త్రీల జీవితం లోని అనామకత్వాన్ని అద్భుతంగా వ్యక్తీకరిస్తుంది. స్త్రీలు, శిరోజాలు, గోళ్లు ఒక్కలాంటి వారే అంటుంది ఆ కవిత చూడండి

స్థానం లేకుండా
స్త్రీలు, శిరోజాలు,గోళ్ళు,
ఒకసారి రాలిపోతే
మళ్ళీ వాటిని అదే స్థానంలో చేర్చలేం
అన్నారు మా సంస్కృత గురువు.
ఒక శ్లోకానికి అర్థాన్ని బోధిస్తూ

భయంతో గడ్డకట్టినట్లు నిలిచి
మేము, అమ్మాయిలం, మా సీట్లను గట్టిగా పట్టుకున్నాం.
స్థానం,ఈ 'స్థానం' అంటే ఏమిటి?
మా స్థానం ఎక్కడో, ఏదో చూపించారు
మాకు మొదటి తరగతిలోనే చూపించారు కదా

మా ప్రాథమిక పాఠశాల పాఠాలు గుర్తొచ్చాయి:
రామూ! స్కూల్ కి వెళ్ళు నాన్నా!
రాధా, వెళ్లి పకోడీలు వేయి!
రామూ!, ఈ సిరప్ తాగు తియ్యగానే ఉంటుంది
రాధా, ఆ చీపురు తెచ్చి ఊడువు

రామూ!, పడుకో, రేపు స్కూలుంది
రాధా, అన్న కోసం మంచం మీద పక్కవేయి

పిల్లలూ! ఇదిగో ఇది మన కొత్త ఇల్లు
చూడు రామూ! ఇదిగో ఇది నీ గది

"మరి నా గది ఏదమ్మా?"
ఓ చిన్ని పిచ్చిదానా!
అమ్మాయిలు గాలి, సూర్యుడు, భూమి
వీళ్లవరికీ గదులూ, ఇళ్ళూ ఉండవు
"ఇల్లు లేనివాళ్లుఎక్కడ వుంటారు?
వాళ్ళ స్థానమెక్కడ?"

కత్తిరించిన గోళ్ళలా, దువ్వెనలో చిక్కుకున్న జుట్టులా,
ఊడ్చివేయడానికి మాత్రమే వాడే చీపుర్లలా
మేము మాత్రమే రాలిపోయే స్థానం ఎక్కడ?
ఇళ్ళను వెనుక వదిలేసి , దారులను వెనుక వదిలేసి
మనుషులను వెనుక వదిలేసి
మమ్మల్ని వెంటాడే ప్రశ్నలనూ వెనుక వదిలేసి
సంప్రదాయాన్ని వెనుక వచ్చేసాం

బి.ఏ ప్రశ్నా పత్రం లో వచ్చిన ఒక గొప్ప క్లాసిక్ లోని
అవసరమైన చోట అసందర్భమైన చిన్న వాక్యం లా
మేము
నన్ను ఒక చిన్న పావురాయి గూట్లో బంధించి
ఎవరైనా కూర్చొని నన్ను విశ్లేషించేలా ఉండాలని
నాకు లేదు
చివరకు, అన్ని సందర్భాలకు అతీతంగా
గొప్ప కష్టంతో ఇక్కడికి చేరుకున్నాను నేను

ఒక అసంపూర్ణ అభంగ్ లాగా నా గీతమేదో నన్ను
పాడనివ్వండి

ఇంట్లోనే వివక్షత ఎలా మొదలు అవుతుందో అనామిక అద్భుతంగా చెపుతుంది. కవిత చివరకు వచ్చేసరికి ఒక అసంపూర్ణ అభంగ్ లాగా నా గీతమేదో నన్ను పాడనివ్వండి. భద్రత, రక్షణ లాంటి పేర్లు చెప్పి గూట్లో బంధించి ఎవరో నన్ను విశ్లేషిస్తాను అంటే నేనొప్పుకోను అంటున్నది.

ఇక ఉప్పు అనే కవిత చూడండి

ఉప్పు
భూమి కి అనాది దుఃఖమూ, రుచీ
రెండూ కూడా ఉప్పే!
భూమిలో మూడువంతులు ఉప్పునీరు
అవును పురుషుల హృదయం కూడా ఉప్పు పర్వతమే
ఉప్పు మనసు చాలా బలహీనమైనది
చాలా త్వరగా కరిగిపోతుంది
పళ్లేలు గాల్లో ఎగిరినప్పుడు
ఉప్పు హృదయం సిగ్గుతో కుంగిపోతుంది

ఉప్పును కదిలించే యంత్రం లాగా
అక్కడొక ప్రభుత్వ కార్యాలయం నిలిచి ఉన్నది .
నా గాయాల మీద ఉప్పును చల్లుతున్నది

స్త్రీలు భూమి యొక్క ఉప్పు
వాళ్ళ మొహాల అచ్చులలో ఉప్పు అంతా దాగివుంది
ఆ మహిళలను అడగండి
వాళ్ళ ఉప్పు మొహాలు ఎంత బరువుగా ఉన్నాయో
ఉప్పు ధర చెల్లించాలని నిర్ణయించుకున్న వాళ్లంతా
తమ యజమానులకు ద్రోహం చేయలేని వారే
సప్త సముద్రాలను, విప్లవకారులు విభ్రాంతికి గురి
చేసిన వారే

జామ పళ్ళు అమ్మే అమ్మాయికి తెలిసినట్టుగానే
ఉప్పు విలువ మహాత్మా గాంధీకి తెలుసు
ఈ భూమ్మీద ఏదయినా ఉండనీ ,ఉండకపోనీ
ఉప్పు మాత్రం కచ్చితంగా ఉంటుంది
దేవుడి కన్నీళ్ల లాగా, మానవుడి స్వేదం లాగా
అది ఉప్పు
ఈ భూమిని సమతుల్యం చేసే ఉప్పు

ఉప్పు కున్న బహుముఖ సంకేతాత్మకత చుట్టూ ఈ కవిత ను అల్లుకున్నది అనామిక. ఉప్పు ఒక వైపు బాధ కు దుఃఖానికి, మరోవైపు జీవన శక్తికీ ,బలానికి ప్రతీకగా నిలుస్తుంది. ఉప్పును స్త్రీ,పురుషుల భావోద్వేగ భరితమైన సామాజికవ్యక్తిత్వాలకు, భూమి కి సమతుల్యతను సాధించే నిర్ణాయక శక్తి కీ ఒక బలమైన మెటఫర్ గా అనామిక కవిత్వీకరించింది.

ప్రతీకాత్మకంగా చెపుతున్నది. అదే సమయంలో, ఉప్పును చారిత్రక మరియు రాజకీయ నిరసనకు సంకేతంగా తీసుకున్నది. ఉప్పు విలువ గాంధీజీ కి , జామ కాయలు అమ్మే అమ్మాయికి తెలుసు అనటం లో ఒక చిన్న చమత్కారం వుంది. ఉప్పు సత్యాగ్రహాన్ని సూచిస్తూ, రోగ నిరోధకతలో ఉప్పు యొక్క పాత్రను నొక్కి చెబుతుంది."దేవుని కన్నీళ్లు మనిషి చెమట"ఉప్పు అనటం అనామిక ఊహాశాలిత కి పెద్ద ఉదాహరణ. ఉప్పు ద్వారా మానవ అనుభవాల లోతైన అర్థాన్ని వెలికితీసింది అనామిక

సాహిత్య అకాడెమీ అవార్డు అందుకున్నప్పుడు ప్రముఖ వెబ్ పోర్టల్ Feminism in India తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, "is a symbolic acceptance of the women's experiences, ordinary as well as extraordinary, expressed in poignant and vibrant verse, into the canon of acceptable subject for the high art of poetry. Women's writing has always merged the political and the personal." అన్నది. ఈ మాటకు అచ్చమైన ఉదాహరణ అనామిక కవిత్వం

**- వంశీకృష్ణ, 95734 27422**

## ఇదేం బుక్కురా బాబూ!!?

ఆ రోజు ఉదయం
ఇంకా సూర్యుడు ఉదయించనే లేదు!
పక్షులు తమ గూళ్లనుండి బద్ధకం వదిలి
కిలకిల రావాలు చేయటము లేదు!!
అయినా సరే ఒకటే సెల్‌ఫోన్ నుండి వచ్చే మెసేజ్‌లు...
మెసేజ్‌లు చేసే ధ్వని శబ్దాలు...!

ఇంట్లో ఆలి నా పక్క నుంచి
మంచం కిందకి దిగనేలేదు!
పిల్లలు అయితే సరే..
అసలు నిద్రలో కదలటమే లేదు !!
మెసేజ్ ధ్వని శబ్దాలు మాత్రం ఆగటం లేదు
మరి కాసేపటికి వరుస గట్టిన ఫోన్ రింగ్‌టోన్ల
శబ్ద ప్రవాహానికైతే అడ్డుకట్టేలేదు!!!
ఎందుకిన్ని ఫోన్లు ఎందుకంత అవసరాలు
ఈ సమయంలో ఇదేమిటని చిర్రెత్తిపోయాను
మత్తు వదలని బద్ధకానికి
ఫోన్ ఎత్తి నేలకేసి కొట్టాలన్న కోపాన్ని అదుముకుంటూ
మాట్లాడకుండా కట్టి పడేస్తున్నాను!
ఫోను తీయడం అయితే ఆపాను గాని
వందల సంఖ్యలో వస్తున్న
సెల్ఫోను బీప్ శబ్దాలకు బ్రేకులు వెయ్యలేకపోయాను
ఇక తట్టుకోలేక...
చెదిరిన నిద్ర కళ్ళను నలుపుకోలేక....
కోపంతో పళ్ళు పటపట కొరుకుతూమెసేజ్‌లు చూసాను
చూసిన నా కళ్ళు... నమిలిన నా పళ్ళు
ఒక్కసారిగా షాక్‌లో మాన్పడిపోయాయి!
ఆత్మీయ ఆనందం పరవశాలకు లోనయిపోయి
ఒణుకుతున్న మనసుతో
తడిసిముద్దయిన తనువుతో
నిలువెల్లా కరిగిపోయాను..
ఆనందంతో తడిసిపోయాను!!
కారణం.. ఆరోజు నా పుట్టినరోజు! నాకే గుర్తులేనిది..
నా పక్కనున్న వాళ్ళైతే అసలే పట్టించుకునేలేనిది....
అది మాత్రమే గుర్తుపెట్టి మరీ తట్టి లేపింది..
తెల్లారేసరికి వందల.. వేలాది మంది
ఫేస్బుక్ ఫ్రెండ్స్ మనస్సులను కలగలిపి
జల్లిన విషెస్ మెసేజ్‌లతో జతకలిసి
నా ఫేసంతా అభిమానపు రాతలతో
ఆత్మీయ మాటలతో సుగుంధమై ముంచెత్తించింది!!

**- చలపాక ప్రకాష్,**
**సెల్ నం. 9247475975**

## జ్ఞానాలయంలో...

పరమ నిశ్శబ్దంగా వుందిది
ఎందరో నిదురిస్తున్న రాత్రి పాంథశాలలా
కాదుకాదు
మెలకువ ధ్యానంలో
నిశ్శబ్ద మంత్రోచ్చారణలో
నిమగ్నమైన జ్ఞానమునిసంగమంలా వుంది

ఇది ఎదురు చూపుల వాటిక
ఎవరైనా వచ్చి తట్టక పోతారా తెరవక పోతారా
జ్ఞాన పానీయాన్ని త్రాగకపోతారా
ఎంతో కొంత సంతోష సారాన్ని
పొందక పోతారా
అని!

ఇతిహాసం పురాణం తాత్వికం కవనం
గాథా ధారా ఆత్మ కథనం చారిత్రిక వివరం
తాళ పత్రాల చేతి వ్రాలు ముద్రాక్షరాల జాలు
వెన్నెలా కన్నీరూ బయటి లోప్రపంచాల
వెలుతురూ చీకట్ల జాడలూ నీడలూ
వేల దారుల ఆనవాళ్ళూ ప్రయోగాల యాగ
ఫలాలూ
గత కాలాల అక్షరాల నిక్షిప్త భాండాగారాలూ
ఇప్పటి ఆలోచనల చేర్పులూ మెరుపులూ
ఈ నిధికి ఎవరు వెల కట్టగలరు ఎలా
ఏ వేళ్లతో కళ్లతో
ఏ తూకపు రాళ్లతో ?

అహింసా వ్రతుడైన అతనూ
ఇటకు వచ్చాడట బోసి నవ్వుతో చేతి కర్రతో
వెళ్లిపోయాడట, నాలుగు మాటలనూ
చేతి కర్రనూ ఈ లోగిలిలో వదిలి
మాటలను చదివాను, కర్రను తాకాను
నిష్ఠావాక్యాన్ని చదివినట్లు సత్య దండాన్ని
తాకినట్లు



ఒక అపూర్వానుభూతి!
చూడని సబర్మతిని చూసినట్లనిపించింది

దూరాన హోరెత్తుతూ ఒక సముద్రం
ఇక్కడ నిస్సవ్వడితో ఈ సముద్రం , బహు
లోతులతో
ఈ తడిలో జ్ఞానస్నానం చేసిన శుభ్రానుభూతి!

నేనెంత ప్రాచీనుడను
ఎన్ని యుగాల అడవుల నుంచి
ఎన్నెన్ని దారుల మీదుగా వచ్చాను
ఎన్నిన్ని పోగొట్టుకున్నాను ఎంతెంత సేకరించు
కున్నాను
అంతిమంగా ఎట్లా ఏ జ్ఞాన రూపాన్ని పొందాను
ఇట నుంచి ఇప్పుడెటు ఏ వెతుకులాటలో.......
ఇన్నిన్ని ఆలోచనలు నాలో ఎలా అధాటున
దట్టంగా
అల్లుకుంటున్నాయి అల్లిబిల్లిగా ఇప్పుడు ఈ
వాటికలో కూర్చున్నపుడు ?

**(వేటపాలెంలో స్థాపించబడిన 'సారస్వత నికేతనం' గ్రంథాలయాన్ని ఇటీవల దర్శించిన అనుభూతితో)**

**-దర్భశయనం శ్రీనివాసాచార్య**
**94404 19039**



## ఫలితం

కొన్ని అక్షరాలని
చీకటి ఆకాశంలో నక్షత్రాల్లా విరజిమ్మితే
కొంతసేపటికి గెలాక్సీలుగా మొలకెత్తుతాయా

కొన్ని భయాలని
పరిసరాల్లోకి చీకటిపొగలా పంపిస్తే
కాసేపటికి దయ పాదముద్రలు వినిపిస్తాయా

కొన్ని ఉద్వేగాలని
జీవితంలోకి వలలా విసిరితే
కొన్నాళ్ళకి బంధాలుగా ఫలిస్తాయా

కొన్ని సందేహాలని
కాలంలోకి తెరచాపల్లా వదిలితే
ఏదో ఒకనాటికి జవాబుల కాంతుల్ని
చేరుతాయా

ఇదంతా ఏమీ కాదు
లేకుండాపోయే చిన్ని ప్రార్థనని
అనంతంలోకి చేతులు చాచి వినిపిస్తే
ఏనాటికైనా కల చెదిరి స్వస్థత పొందుతావా

**- బీవీవీ ప్రసాద్,**
**90320 75415**

# మీరు జర్నలిస్ట్ అవ్వాలనుకుంటున్నారా?

ANN SCHOOL OF JOURNALISM
ann TELUGU
ESTD.2025

జర్నలిజంలో రాణించి సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను
అరికట్టాలనుకుంటున్నారా? అయితే మీకిదే సువర్ణావకాశం

## ANN SCHOOL OF JOURNALISMలో

**జాయిన్ అయ్యి నిజమైన జర్నలిస్టులుగా గుర్తింపు తెచ్చుకోండి.**

## గృహిణులు, నిరుద్యోగులు, విద్యార్థులకు
# ఇదే మా ఆహ్వానం

**పరిమితమైన సీట్లు,**
సీనియర్ పాత్రికేయులతో విద్యాబోధన

**మీరున్న చోటు నుండే**
ఆన్‌లైన్‌లో జర్నలిజం క్లాసులు

**8 వారాలు,**
**16 ఆన్‌లైన్ క్లాసులు**

కోర్సు పూర్తైన విద్యార్థులకు
**జర్నలిజం సర్టిఫికెట్**
ఇవ్వబడును

మెరిట్ స్టూడెంట్స్ కు
ఇంటర్న్ షిప్ అవకాశం..
రికమండేషన్ లెటర్



**Hurry Up!**
We have limited place

# త్వరపడండి...

**FOR ADMISSIONS CONTACT:**
**+91 7436939999**

SCAN ME

**APPLY ON OUR OFFICIAL WEBSITE:**
**WWW.ANNSCHOOLOFJOURNALISM.COM**

అడ్మిషన్లు ప్రారంభమైనవి | ఆఖరుతేదీ - సెప్టెంబర్ 4 | తరగతులు ప్రారంభం : సెప్టెంబర్ 2వ వారం

ANN తెలుగు
# మహా పత్రిక
06
సోమవారం, హైదరాబాద్ | 25-08-2025 | జిల్లా వార్తలు | DISTRICT NEWS | WWW.MAHAADAILY.COM

## రెసిడెన్షియల్ పాఠశాలలో నీటి కలుషితంపై
# ఉద్యోగుల సస్పెన్షన్



**భూపాలపల్లి, మహా :** భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో మంచినీరులో పురుగుల మందు కలపడం, మొగుళ్లపల్లి కెజిబివి పాఠశాలలో ఆహారం కలుషిత ఘటనలకు కారకులైన సిబ్బందిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విధుల నుండి టెర్మినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థుల ఆరోగ్య భద్రత పట్ల నిర్లక్ష్యం చూపిన సంబంధిత సిబ్బందిపై తక్షణ చర్యలు చేపట్టారు. భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు, ఒక వంట మనిషిని బాధ్యతారాహిత్యం కారణంగా తొలగించారు. మొగుళ్లపల్లి కెజిబివి పాఠశాలలో ఆహారం కలుషిత సంఘటనపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఉద్యోగులను సస్పెన్షన్ వేటు వేశారు. రెండు రోజుల క్రితం ఆహారం కలుషితమైందన్న అంశంపై తాజాగా ఎస్వో శైలజను, పిఈటీ శ్రావణిలను కలెక్టర్ సస్పెండ్ చేశారు. ఇదే పాఠశాలలో ఇప్పటికే నలుగురు వంట మనుషులను తొలగించారు. సీఆర్టీ ఫిజిక్స్ ఎ. ప్రియాంకను తాత్కాలిక ఇన్‌చార్జ్ ఎస్ఓ గా నియమించారు.విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయమై ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా సంబంధిత అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థుల ఆహారం, తాగునీరు నాణ్యతలో నిర్లక్ష్యం వహించిన బాధ్యులపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకున్నారు. ఆగస్టు 21 మరియు 22 తేదీల్లో భూపాలపల్లి జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు ఆహారం కారణంగా ఫుడ్ పాయిజన్‌కు గురై ఆసుపత్రిలో చేరడం, అలాగే ఆహారంలో పురుగులు, కలవడం వంటి ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో సంబంధిత బాధ్యుల నిర్లక్ష్యం బయటపడిందని ఆయన తెలిపారు.

**మొగుల్లపల్లి కేజీబీవీలో...**

కొరికిశాల పాఠశాలలో విధుల్లో నిర్లక్ష్యం, అధికారుల సూచనలను పట్టించుకోపోవడం కారణంగా శ్రీమతి యు. శ్రావణి, పిఈటీను విధుల నుండి తొలగించారు అదే పాఠశాలలో పర్యవేక్షణలో విఫలమైనందుకు ప్రత్యేక అధికారి శ్రీమతి బి. శైలజను కూడా విధుల నుండి తొలగించారు. ఆమె స్థానంలో సీఆర్టీ ఫిజిక్స్ శ్రీమతి ఎ. ప్రియాంకను తాత్కాలిక ఇన్‌చార్జ్ ఎస్ఓగా నియమించారు. జిల్లా కేంద్రంలోని సుభాష్ చంద్ర బోస్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు పురుగుల. మందు కలిపిన కలుషిత నీరు ఇచ్చిన ఘటనతో పాటు విద్యార్థులను భయపెట్టడం, శారీరక దాడి చేయడం వంటి తీవ్రమైన ఆరోపణలతో హెచ్. సూర్యకిరణ్, సీఆర్టీ, బి. వేణు సీఆర్టీ, పి. రాజేందర్, సీఆర్టీ మరియు సిహెచ్. రాజేశ్వరి అసిస్టెంట్ కుక్వి ధుల నుండి తొలగింపు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ సహనం ఉండదని, భవిష్యత్తులో కూడా ఎవరు నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## విద్యార్థులకు సరిపడా
# నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**భూపాలపల్లి, మహా :** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్, కళాశాల మరియు బీసీ బాలికల వసతి గృహాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రభుత్వ మోడల్ స్కూల్, కళాశాలకు ఎమ్మెల్యే చేరుకున్నారు. అక్కడ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో మంచినీటి కొరకు ఒక ఆర్వో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ కావాలని విద్యార్థులు అడగ్గా, వెంటనే సదరు గుత్తేదారుతో ఫోన్ లో మాట్లాడి వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా, వర్షానికి గ్రౌండ్లో నీరు నిలుస్తుందని, హాస్టల్లో ఫ్లోరింగ్ దెబ్బతిన్నదని విద్యార్థులు ఎమ్మెల్యేకు తెలిపారు. దీంతో, ఎమ్మెల్యే ఈడబ్ల్యూఐడిసి ఏఈ కి ఫోన్ చేసి అవసరమైన ఎస్టిమేషన్లను రేపటికల్లా తయారుచేసి వెంటనే పనులను ప్రారంభించాలని సూచించారు. కస్తూర్బా గాంధీ ఇంటర్మీడియట్ బిల్డింగ్ శిథిలావస్థలో ఉందని, కొత్త భవనం కావాలని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేలను కోరారు. అనంతరం చికెన్ ఇతర సరుకులను ఆలస్యంగా సప్లై చేసిన సదరు కాంట్రాక్టర్ పై చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లో సౌకర్యాలు, అల్పాహారం, భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీసీ బాలికల వసతి గృహం వరకు ఎమ్మెల్యే నడుచుకుంటూ వెళ్లారు. అక్కడ వంటశాలలో వండుతున్న ఆహార పదార్థాలను ఎమ్మెల్యే పరిశీలించి, వంటలను రుచి చూశారు. అనంతరం అక్కడ ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈరోజు విద్యార్థులకు వడ్డించే బగారా రైస్ లో కొన్ని పదార్థాలు కలపకపోవడంతో ఎమ్మెల్యే వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ మరియు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు కావాలని ఎమ్మెల్యేను అడిగారు. వెంటనే సంబంధిత అధికారులకు ఆ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వసతి గృహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు.



**గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే...**

గణపురం మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) ను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యేకు వైద్యాధికారిణి డాక్టర్ అనూష స్వాగతం పలికారు. ఎమ్మెల్యే హాస్పిటల్ లోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మరింత చేరువగా నాణ్యమైన సేవలు అందించడానికి ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవలను, మాత, శిశు సంరక్షణ సేవలు, కుటుంబ నియంత్రణ, సాధారణ ప్రసవాల పట్ల అవగాహన పెంచుతూ, ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను పెంచాలని వైద్యాధికారిణిని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పెండింగ్ లో ఉన్న పనులను వైద్యాధికారిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా, పెండింగ్ పనులకు సంబంధించి ఎస్టిమేట్స్ ను తయారు చేసుకుని రావాలని సంబంధిత శాఖ డీఈ ని ఎమ్మెల్యే ఫోన్లో కోరారు.



## వాణిజ్య విభాగం అధ్యక్షునిగా గజ్జెల రామకృష్ణ ఏకగ్రీవం

**వరంగల్ మహా;** వరంగల్ ఏనుమాముల వ్యవసాయం మార్కెట్ ఎదురుగా ఉన్న ముత్తిలింగం కల్లంలో మున్నూరు కాపు వాణిజ్య విభాగం 11 వ వార్షికోత్సవం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ కలిసి గజ్జెల రామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గజ్జెల రామకృష్ణ పూర్వీకులు తాత గజ్జెల పాపయ్య 1948 నుండి మార్కెట్లో ప్రముఖంగా రామకృష్ణ తండ్రి గజ్జెల రామనాథం గత 60 సంవత్సరాలుగా అడ్తి కాటన్, కోల్డ్ స్టోరేజ్ వ్యాపారం చేస్తున్నారు. వీరు గతంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో కోల్డ్ స్టోరేజ్ అధ్యక్షునిగా కూడా పని చేసారు. ప్రస్తుతం కోల్డ్ స్టోరేజ్ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నారు. ఇలాంటి యువకులు మార్కెట్ వ్యాపార రంగంలో ముందుకు వచ్చి వ్యాపారం చేయడం అభినందనీయం అని హాజరైన సభ్యులు కొనియాడారు. ఏకగ్రీవంగా ఎన్నికైన గజ్జెల రామకృష్ణ పూర్వీకులు మున్నూరు కాపు వాణిజ్య విభాగానికి ఎన్నో సేవలందించారని వారిని ఈ సందర్భంగా కొనియాడుతూ సభ్యులందరూ రామకృష్ణకు అభినందనలు తెలిపారు. రామకృష్ణ ప్రస్తుతం ఇప్పుడు వేసిన ఈ మొదటి అడుగుతో భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ మున్నూరు కాపు వాణిజ్య విభాగం నూతన కమిటీగా గౌరవ అధ్యక్షుడు కంభంపాటి కుమారస్వామి, అధ్యక్షులుగా గజ్జెల రామకృష్ణ , ఉపాధ్యక్షులు బండి జనార్ధన్ , ప్రధాన కార్యదర్శి శంకేసి శ్రీనివాసమూర్తి, సహాయ కార్యదర్శి తోట కర్ణాకర్, కోశాధికారి అపరాధి సారంగపాణి , ముఖ్య సలహాదారులుగా పుప్పాల యుగంధర్ , కొత్త కిషోర్ కుమార్ , సామంతుల సాంబయ్య , గై రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## భారత్ దేశం నుండి బాడీబిల్డింగ్‌లో ప్రపంచ ఛాంపియన్లు రావాలి

**సహజ బాడీ బిల్డింగ్లో తనకు ఆసక్తి పెరిగింది: సినీ నటుడు అల్లు శిరీష్**



**రాజేంద్రనగర్ మహా :** భారత్ నుంచి క్రికెట్లో ప్రపంచ చాంపియన్లు వచ్చినట్టే, బాడీబిల్డింగ్లో భారత నుండి ప్రపంచ ఛాంపియన్లు రావాలని సినీ నటుడు అల్లు శిరీష్ ఆకాంక్షించారు. శంషాబాద్లోని ఎస్ఆర్ క్లాసిక్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన అతి పెద్ద సహజ శరీర దారుఢ్య పోటీలు 'డెక్కన్ అప్రైజింగ్ 2025' కు అపూర్వ స్పందన లభించింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీలు ఆదివారంతో ముగిశాయి. ముఖ్య అతిథిగా అల్లు శిరీష్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అన్ని ఫిట్నెస్ వేదికలలో ఎంతో నకు ఇష్టమైనది ఈ ఐసీఎన్ అన్నారు. భారత్లో బాడీ బిల్డింగ్ అనగానే స్టెరాయిడ్ తో బాడీ బిల్డ్ చేస్తారన్న అపోహ ఉందన్నారు. కానీ ఐసీఎన్ మాత్రం దీనికి విరుద్ధంగా నిలుస్తుందన్నారు. ఇది ప్రపంచవ్యాప్త సహజ బాడీ బిల్డింగ్ పోటీ అన్నారు. ఒలింపిక్ క్రీడాకారులను పరీక్షించే వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ ద్వారానే క్రీడాకారులను పరీక్షించనున్నారు. ఏళ్ల తరబడి కృషి, క్రమశిక్షణ, అంకితభావానికి ఫలితంగా విజయం వరిస్తుందన్నారు. సహజ బాడీబిల్డింగ్ పట్ల నాకు ఆసక్తి పెరిగిందన్నారు. నా ట్రైనర్ తరుణ్ ఒక ఐసీఎన్ అథ్లెట్ అన్నారు. గత ఏడాది నుంచి ఆయన మార్గదర్శకత్వంలో మళ్లీ నా శరీరాన్ని తీర్చిదిద్దుకోగలిగానన్నారు. హైదరాబాద్లోనే 450కి పైగా ఐసీఎన్ అథ్లెట్లు ఉన్నారంటే ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఈ సహజ బాడీబిల్డింగ్ కమ్యూనిటీ నిరంతరం విస్తరిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు. యువతకు నా విజ్ఞప్తి ఒక్కటే.. శరీరాన్ని తీర్చిదిద్దుకోవడానికి స్టెరాయిడ్లు అవసరం లేదు. సరైన ఆహారం, సరైన ట్రైనర్ మార్గదర్శకత్వం, క్రమశిక్షణ ఉంటే అద్భుతమైన శరీరాకృతిని సాధించవచ్చన్నారు. షార్ట్కట్లు ఆరోగ్యానికి హానికరమన్నారు. ఆరోగ్యం విషయంలోఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడ వద్దు. తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు నా మనవి బాడీబిల్డింగ్ను అధికారికంగా గుర్తించాలి. క్రీడాకారులకు స్పాన్సర్షిప్ను అందించాలన్నారు. బాడీబిల్డింగ్, పవర్లిఫ్టింగ్ క్రీడలు ఒలింపిక్స్లో గుర్తింపు పొందాయి. గుర్తింపు లేని క్రికెట్కే మన దేశంలో ఎంత ప్రాధాన్యతా ఉందో అందరికీ తెలుసు, భారత దేశంలో బాడీబిల్డింగ్ కు తగిన గుర్తింపు లేకపోయినా, ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది జరిగిన 70కు పైగా ఐసీఎన్ పోటీలలో ఇది అతి పెద్దదిగా పోటీగా నిలిచింది. దేశ, విదేశాల నుంచి వచ్చిన నాలుగు వందల మందికి పైగా క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. విభిన్న వయస్సు, వివిధ విభాగాలకు చెందిన వారు ఈ పోటీలో తమ ప్రతిభను ప్రదర్శించారు. బాడీ బిల్డింగ్, ఫిట్ఫ్యాషన్, ఫిట్నెస్ మోడలింగ్, ట్రాన్స్ఫర్మేషన్ ఛాలెంజ్లలో పోటీ పడ్డారు. 950 పైగా ఎంట్రీలు వచ్చాయన్నారు.



## ఆత్మరక్షణకు కరాటే శిక్షణ

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ మండలం నర్కూడ గ్రామ పరిధిలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ఆవరణలో వారియర్స్ కరాటే ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కరాటే శిక్షణలో ప్రతిభావంతులకు సర్టిఫికెట్స్, బెల్ట్స్ ను సినీ నటుడు ఇంద్రసేన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిరటి రాజు, మాస్టర్ యాదగిరి తో కలిసి ప్రధానం చేశారు. సీనియర్ నాయకులు నిరటి రాజు, సినీ నటుడు ఇంద్రసేన మాట్లాడుతూ కరాటేలో శిక్షణను అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగిలి, తల్లిదండ్రులకు పుట్టిన ఊరికి మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్, కరాటే వారియర్స్ మేనేజింగ్ డైరెక్టర్ బాలేష్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, సొసైటీ సభ్యులు శివాజీ పాల్గొన్నారు.

## ఎస్సైపై కేసు నమోదు

**వరంగల్ మహా;** వరంగల్ నగరంలోని మిల్స్ కాలనీ ఎస్సై శ్రీకాంత్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఫాస్ట్ ఫుడ్ నిర్వహిస్తున్న దళిత మహిళపై చెయ్యి చేసుకొని కులం పేరుతో దూషించాడనే ఘటనలో బాధితురాలు మరియమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై శ్రీకాంత్, కానిస్టేబుల్ రాజు పై పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే ఎస్సై కూడా విధి నిర్వహణలో ఉన్న తన పై దళిత మహిళ మరియమ్మ అమర్యాదగా ప్రవర్తించి దుర్భాషలాడినందీకు గాను ఎస్సై శ్రీకాంత్ ఫిర్యాదుతో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకురాలు మరియమ్మ, ఆమె కుమారుడు శేఖర్ పై సైతం కేసులు నమోదైనట్లు మిల్స్ కాలనీ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా బాధితురాలి ఫిర్యాదుతో ఎస్సై పై నమోదు అయిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును వరంగల్ పోలీస్ ఉన్నతాధికారి ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.



# రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ ప్రాజెక్టు విక్రయం

**ఉద్యోగ, సహకార సంఘాలు, స్వచ్ఛంధ సంస్థలకు చక్కటి అవకాశం**
**అందుబాటులోని ధరల్లో మధ్యతరగతి ప్రజలకు ఇంటి వసతి**

**ఖమ్మం, ఆగస్టు24, మహా:** ఖమ్మం ఏదులాపురం మున్సిపాలిటీ పోలేపల్లిలోని అసంపూర్తిగా ఉన్న రాజీవ్ స్వగృహ ప్రాజెక్టును ఉన్నది ఉన్నట్లుగా ప్రాతిపదికన విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు మేలు చేకూర్చాలన్న లక్ష్యంతో జలజ టౌన్ షిప్ పేరుతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. నిర్మాణానికి అయిన ఖర్చుతోనే ఈ బహుళ అంతస్తుల సముదాయంతో ఉన్న ప్రాజెక్టు మొత్తాన్ని లాటరీ ద్వారా కేటాయించనున్నారు. వివిధ సహకార సంఘాలు, ఉద్యోగ సంఘాలు, బిల్డర్లు, డెవలపర్లు, జాయింట్ వెంచర్లు ఇలా గ్రూప్ హౌసింగ్ పథకాల పై ఆసక్తి ఉన్నవారు ఎవరైనా ఇందుకోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ జూలై 22 వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేశారు. సెప్టెంబరు 8 వ తేదీన లాటరీ విధానంలో కేటాయించనున్నారు. దీంతో ఈ ప్రాజెక్టును గురించి తెలుసుకునేందుకు పలు సంఘాల ప్రతినిధులు ఇతరులు అనేక మంది వస్తున్నారు.

సుమారు 9.22 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టులో నాణ్యతా ప్రమాణాలతో నిర్మించిన ఎనిమిది బ్లాకులు, తొమ్మిది ఫ్లోర్లు ఉన్నాయి. ఒక్కో ఫ్లోర్ లో 8 ఫ్లాట్లతో ప్రాజెక్టు మొత్తం మీద 576 ఫ్లాట్లు ఉన్నాయి. వీటి పనులు వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్నాయి. ప్రాజెక్టు కోసం ప్రత్యేకంగా 60 అడుగుల అప్రోచ్ రోడ్డు మంజూరై పనులు కొనసాగతుండటమే కాకుండా, మున్నేరు నదికి సమీపంలో ఉండటం ప్రత్యక ఆకర్షణతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం ప్రాజెక్టు ప్రత్యేకతలని అధికారులు వివరించారు. మంచి వసతులతో మధ్యతరగతి ప్రజలకు, ముఖ్యంగా వివిధ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు మేలు చేకూర్చాలన్న లక్ష్యంతో, నిర్మాణానికి అయిన ఖర్చును మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటూ చదరపు అడుగు ధరను రూ.1150 మాత్రమే నిర్ణయించామని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం తెలిపారు. ఖమ్మం నగరానికి పశ్చిమ వైపున ప్రాంతం అభివృద్ధి చెందుతున్నదని, అంతే కాకుండా కొత్తగా ఏదులాపురం మున్సిపాలిటీగా మారడంతో, పురోభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఖమ్మం లోని వివిధ ఉద్యోగ సంఘాలు, సహకార సంఘాలు, ఇతరత్రా స్వచ్ఛంధ సంస్థలు ప్రభుత్వం నామమాత్రపు ధరతోనే అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ టౌన్ షిప్ లో మౌళిక వసతుల కల్పన కూడా జరుగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే కొన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వీటిపై ఆసక్తి కనపరుస్తూ ప్రాజెక్టు ప్రాంగణంలోనే సమావేశం కూడా నిర్వహించుకున్నారని తెలిపారు. ఇక్కడి భూములు, నిర్మించిన భవనాలపై ఎటువంటి అపోహలు వద్దని మేనేజింగ్ డైరక్టర్ వి.పి. గౌతం పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పూర్తి పారదర్శకంగా లాటరీ ద్వారానే కేటాయింపులు చేస్తామన్నారు.



## పోచమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని

**హన్మకొండ మహా;** తెలంగాణ సంస్కృతికి నిలువుటద్దం శ్రావణ మాస బోనాలు ఆదివారం చివరి రోజు కావడంతో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బాలసముద్రంలోని పోచమ్మ తల్లి దేవాలయంలోని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు వల్లెపు రమేష్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ బొంత సుజాత సారంగం, కార్పొరేటర్ రావుల కోమల నాయకులు పల్లపు రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి

**రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్**

**ఆమనగల్లు, మహా :** ఈ నెల 19,20 తేదీల్లో రంగారెడ్డి జిల్లా తుర్కయాంజల్‌లో జరగనున్న తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కిషన్ కార్మికులకు పిలుపునిచ్చారు.ఆదివారం ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో యూనియన్ మూడవ మహాసభలు వింజమూరి నరసింహ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి డి కిషన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో మున్సిపల్ కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం లేదని, సంవత్సరాల తరబడి విధులు నిర్వహించినా పనికి భద్రత, పర్మినెంట్‌కు నోచుకోవడం లేదన్నారు.చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా మున్సిపల్ కార్మికుల పర్మినెంట్, కనీస వేతనాల అమలుతో పాటు 2వ పిఆర్‌సిలో మినిమం బేసిక్ రూ.26,000/`లుగా నిర్ణయించి మున్సిపల్ కార్మికులకు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.60సంవత్సరాలు పైబడిన వారు మరణించిన కార్మికుల స్థానంలో ఎలాంటి షరతులు లేకుండా వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలన్నారు. అనేక మున్సిపాల్టీలలో అభివృద్ధి పేరుతో అవార్డులు `రివార్డులను అందుకుంటూ కేంద్ర ప్రభుత్వం నుండి ఫండ్ తెస్తున్నారని. తెచ్చిన ఫండ్‌లో కార్మికులకు మాత్రం వాటా ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారన్నారు. మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 10 లక్షలు, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రమాదాల్లో మరణించిన కార్మికులకు రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, మున్సిపల్ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించలన్నారు., పారిశుద్ధ్య పనులకు మున్సిపల్ కార్మికులు ఉదయం ఐదు గంటలకే పనికి రావాలని ఒత్తిడి చేస్తున్నారని, ఈ పద్ధతి మానుకోవాలని,8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని అన్నారు. అనంతరం ఆమనగల్లు మున్సిపల్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా పిప్పళ్ళ శివశంకర్,అధ్యక్షులుగా ఒగ్గు రవి, ప్రధాన కార్యదర్శిగా వింజమూరు నరసింహ, కోశాధికారిగా మీసాల గోపాల్, ఉపాధ్యక్షులుగా మీసాల హంసమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా శెట్టిపల్లి ప్రశాంత్, సహాయ కార్యదర్శిగా నినావత్ గణేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జంతుక విజయ్ కుమార్ లతో పాటు కమిటీ సభ్యులుగా కొమ్ము యాదమ్మ జంతుక పద్మ కంబాలపల్లి సుగుణమ్మ, వి సుధాకర్, చిట్టిబాబు, రాములు, శివ, శ్రీను ఎన్నుకున్నారు.






## గణేష్ ఉత్సవాలకు అన్ని వర్గాల పెద్దలు సహకరించాలి

**మట్వాడ పోలీస్ ఆఫీసర్ కరుణాకర్ రావు**

**వరంగల్ మహా;** రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మట్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని వర్గాల మత పెద్దలతో మట్వాడ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ముఖ్యంగా ఈ కార్యక్రమం మత సామరస్యాన్ని పెంపొందించడం కోసం, ట్రాఫిక్ నిబంధనలను అనుసరించి, అన్ని వర్గాల మత పెద్దలు ప్రజల సహకారాన్ని కోరేందుకు ఏర్పాటు చేశామని తెలిపారు. అంతేకాకుండా మనమందరం శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని వరంగల్ అంతటా శాంతియుత వాతావరణంలో ఈ గణేష్ ఉత్సవాలతో పాటు ఇతర పండుగలను జరుపుకోవాలని కోరుకుంటూ గణేష్ ఉత్సవాలను సజావుగా నిర్వహించడంలో సమాజంలోని అన్ని వర్గాల మధ్య ఐక్యతను పెంపొందించడంలో పోలీసు శాఖకు అన్ని వర్గాల మత పెద్దలు మద్దతు అందించాలని సీఐ కోరగా వారు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన ఈ సందర్భంగా అన్ని వర్గాల పెద్దలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మట్వాడ సబ్ ఇన్స్పెక్టర్లు సాంబయ్య, సబ్బాని శివ, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ శ్రేణులు సమాయత్తం కావాలి

**మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్**

**ఆమనగల్లు, మహా:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల సందడి నేపథ్యంలో కల్వకుర్తి బీఆర్ఎస్ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ అన్నారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వివిధ మండలాలకు చెందిన నాయకులు,కార్యకర్తలతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చని, బీఆర్ఎస్ శ్రేణులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని, సమన్వయంతో అందరూ పనిచేసి కల్వకుర్తి నియోజకవర్గంలో స్థానిక సంస్థలలో విజయ డంకా మోగించాలని అన్నారు.గ్రామాలలో ప్రజాప్రతినిధులు లేక పాలన అస్తవ్యస్తమైందని,ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లాలని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అదే క్రమంలో సోమవారం రోజున జైపాల్ యాదవ్ పుట్టినరోజును పురస్కరించుకొని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ముందస్తుగా స్థానిక నేతలతో కలిసి జైపాల్ యాదవ్ ను శాలువాలతో సత్కరించి, మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్,మాజీ ఎంపీటీసీలు లచ్చిరాం నాయక్, మంజుల చంద్రమౌళి, ప్రియా రమేష్ నాయక్,మాజీ సర్పంచ్ కృష్ణయ్య, రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య, మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, ఎల్ల గౌడ్, బిక్షపతి, తలకొండపల్లి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ యాదవ్, చెల్లంపల్లి గ్రామ అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, సీనియర్ నాయకులు పంత్యా నాయక్, గంప శ్రీనివాస్ గుప్తా, వెంకటయ్య గౌడ్, బాబా, గుర్క శ్రీకాంత్,నాగార్జున, చెన్నయ్య, యాదయ్య, సురేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి ప్లస్ టెక్ కాంబోలో.. గణపయ్యకు టెక్నో హారం!

ఈసారి గణపయ్యకు టెక్ టచ్‌తో స్వాగతం చెప్పారంటే, ఇక మీ పండుగ వాతావరణం భక్తి ప్లస్ టెక్ కాంబోలో డబుల్ ఆనందంతో మెరిసిపోతుంది.

**వీఆర్ గణపయ్యతో రద్దీకి గుడ్‌బై!**

వినాయక చతుర్థి రాగానే ముంబయి లాల్‌బాగ్చా రాజా ముందు కనిపించే రద్దీ మాటల్లో చెప్పలేనిది. కాని.. ఇప్పుడు బయట అడుగు పెట్టకుండానే, మీ లివింగ్‌రూమ్‌లో కూర్చొని ఆ భవ్య దర్శనాన్ని ఆస్వాదించవచ్చు. అదే ఈ 'లాల్‌బాగ్ 360' వీఆర్ దర్శనం. ఒక్క యాప్‌తో మీ హాల్లో కూర్చునే పూజా గంటలు, పూజారుల మంత్రోచ్చారణ, మండప అలంకారాలు అన్నీ కళ్లముందే ప్రత్యక్షం అవుతాయి. ఎడమ వైపు తిప్పితే పూలతో అలంకరించిన మండపం, కుడివైపు తిప్పితే గణపయ్య పాదాల వద్ద నమస్కరిస్తున్న భక్తులు అన్నీ నిజంగానే అక్కడ ఉన్నట్టు అనిపిస్తాయి. ఇదే విధంగా 'గణేశ్ వీఆర్', 'విజయవిధి వర్చువల్ దర్శనం' లాంటి యాప్‌లు కూడా 360 డిగ్రీల వీడియోలతో పండుగ వాతావరణాన్ని ఇంటికే తీసుకొస్తున్నాయి. వాడటం కూడా చాలా సులభం. మీ ఫోన్ లేదా స్మార్ట్ టీవీలో యాప్ డౌన్‌లోడ్ చేసి, హెడ్‌సెట్ లేదా మానిటర్లో ఫుల్‌స్క్రీన్‌లో ఆన్ చేస్తే సరిపోతుంది. లైవ్ టైమింగ్స్, లింకులు అధికారిక వెబ్‌సైట్‌లో దొరుకుతాయి.

**ఒకే టచ్‌తో భక్తి ప్లస్ డీజే మోడ్!**

గణేష్ మండపం అంటే వెలుగుల వేదిక! అయితే, ఇప్పుడు తీగలు, ప్లగ్‌లు, స్విచ్‌లతో ఇబ్బంది పడే రోజులు పోయాయి. ఒక వైఫై ఎల్ఈడీ బల్బు పెట్టేస్తే చాలు. మీ మండపం క్షణాల్లో 'సినిమా సెట్'లా మెరిసిపోతుంది. ఉదయం పూజ సమయానికి పసుపు వెలుగు, మధ్యాహ్నం భక్తులు రాగానే ప్రకాశించే తెలుపు వెలుగు, రాత్రి డీజే బీట్ పడగానే గ్రీన్ , బ్లూ, రెడ్ ఫ్లాష్‌లతో మండపం ఫుల్ పార్టీ మూడ్‌లోకి మారిపోతుంది. ఇవన్నీ కేవలం ఫోన్ టచ్‌తోనే! 'అలెక్సా, డివోషనల్ మోడ్ ఆన్' అంటే పసుపు, ఎరుపు కాంబినేషన్ రెడీ. వాడటం కూడా సింపుల్. బల్బు పెట్టి, యాప్ డౌన్‌లోడ్ చేసి, వైఫై కనెక్ట్ చేస్తే సరిపోతుంది. టైమింగ్ సెట్ చేసి, పూజ సమయానికి ఆటోమేటిక్‌గా వెలుగులు వెలిగేలా చేసుకోవచ్చు. విప్రో, ఫిలిప్స్, హెవెల్స్ లాంటి బ్రాండ్లు మంచి ఆప్షన్లు ఇస్తున్నాయి. ఒక్క బల్బు ధర రూ. 600 నుంచి మొదలవుతుంది.

**ఒక్క బాక్స్‌లో మొత్తం పండుగ!**

వినాయక చవితి దగ్గర పడుతుంటే, ఇంట్లో అందరికీ ఒకటే టెన్షన్, పూజ సామగ్రిని సర్దుకోవాలి, పత్రి తెప్పించాలి, విగ్రహం తీసుకురావాలి. వీటన్నిటికీ చివరి నిమిషంలో టెన్షన్.. టెన్షన్! కాని, ఈసారి అంతా ఈజీ! 'ఆరాధ్య గణేశ్ చతుర్థి సంపూర్ణ పూజా కిట్' చేతిలో ఉంటే చాలు, మీ పండుగ ఏ లోటు లేకుండా చక్కగా పూర్తవుతుంది. ఒక్క బాక్స్‌లోనే పన్నెండు అంగుళాల మట్టి గణపయ్య, ఇరవైఒక్క రకాల పవిత్ర పత్రి, ఒక చెక్క పాలవెల్లి సహా పూజకు కావాల్సినవన్నీ సిద్ధంగా లభిస్తాయి. కేవలం పూలు, పండ్లు, నైవేద్యం బాధ్యత మాత్రమే మీది! ఎవరైనా పూజ విధానం మరచిపోయారా? టెన్షన్ లేదు, చిన్న పుస్తకంతోపాటు, వీడియో గైడ్ కూడా వెబ్‌సైట్‌లో రెడీగా ఉంటుంది. పైగా ప్యాకేజింగ్ నుంచి విగ్రహం వరకు అంతా ప్రకృతికి నష్టం లేకుండా పర్యావరణహితంగా ఉంటుంది. ధర కేవలం రూ.1500 మాత్రమే!





## బయోఫార్మా రంగంలో భారత్

అంతర్జాతీయంగా తమ కార్యకలాపాలకు సంబంధించి అత్యంత వేగంగా ఎదుగుతున్న కీలక మార్కెట్లలో భారత్ కూడా ఒకటని థర్మో ఫిషర్ సైంటిఫిక్ ప్రెసిడెంట్ టోనీ యాక్సియారిటో తెలిపారు. దేశీయంగా 2024లో 8.1 బిలియన్ డాలర్లుగా ఉన్న బయోఫార్మా రంగం 2030 నాటికి 15.9 బిలియన్ డాలర్లకు వృద్ధి చెందనుందని బయోఫార్మా సదస్సు 2025లో పాల్గొన్న సందర్భంగా చెప్పారు. ఈ నేపథ్యంలో తాము గణనీయంగా ఇన్వెస్ట్ చేస్తున్నట్లు వివరించారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వేలీలో తలపెట్టిన బయోప్రాసెస్ డిజైన్ సెంటర్, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఈ ఏడాది ఆఖరు నాటికి అందుబాటులోకి వస్తాయని టోనీ చెప్పారు. భారత బయోఫార్మా పరిశ్రమ ప్రస్తుతం అధునాతన టెక్నాలజీలు, నిపుణులపరంగా ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించేందుకు ఇవి తోడ్పడగలవని ఆయన వివరించారు.

## పోస్టాఫీసుల్లో మ్యూచువల్ ఫండ్స్..
# లక్ష మంది పోస్ట్‌మ్యాన్లకు శిక్షణ

తపాలా శాఖతో మ్యూచువల్ ఫండ్స్ సంస్థల అసోసియేషన్ (యాంఫి) ఒప్పందం చేసుకుంది. పోస్టల్ శాఖకు చెందిన లక్ష మంది పోస్ట్‌మ్యాన్‌లకు మ్యూచువల్ ఫండ్స్‌పై శిక్షణ ఇవ్వనుంది. దీంతో మారుమూల ప్రాంతాల్లోని ప్రజలకు మ్యూచువల్ ఫండ్స్ సేవలను తపాలా శాఖ ద్వారా చేరువ చేయొచ్చన్నది యాంఫి లక్ష్యంగా ఉంది. యాంఫి 30వ వ్యవస్థాపక దినం సందర్భంగా తపాలా శాఖ, యాంఫి ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి. మ్యూచువల్ ఫండ్స్ సేవలపై అవగాహనను విస్తృతం చేసేందుకుగాను నివేష్ కా సహి కదమ్, భారత్ నివేష్ రైల్ యాత్ర తదితర కార్యక్రమాలను ఈ సందర్భంగా యాంఫి ప్రకటించింది. దేశ వ్యాప్తంగా ఇన్వెస్టర్ క్యాంపుల నిర్వహణ, వందే భారత్ రైళ్లలో అవగాహన కార్యక్రమాలు చేపట్టనుంది.

### ముఖ్యాంశాలు...

లక్ష మంది పోస్ట్‌మ్యాన్‌లకు శిక్షణ: మొదటగా బిహార్, ఆంధ్ర ప్రదేశ్, ఒడిశా, మేఘాలయ రాష్ట్రాల్లో ప్రారంభం. మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లుగా శిక్షణ: ప్రతి జిల్లాలో కనీసం 10 మంది డిస్ట్రిబ్యూటర్లు ఉండేలా లక్ష్యం. భారత్ నివేష్‌రైల్ యాత్ర & వందే భారత్ అవగాహన క్యాంపులు: మ్యూచువల్ ఫండ్స్‌పై అవగాహన పెంచేందుకు దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు. నివేష్‌కా సహి కదమ్: పెట్టుబడులపై సరైన నిర్ణయాలు తీసుకునేలా ప్రజలకు మార్గనిర్దేశం చేసే కార్యక్రమం. B30 నగరాలపై దృష్టి: చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో మ్యూచువల్ ఫండ్స్ విస్తరణకు ప్రాధాన్యత. ఈ భాగస్వామ్యం ద్వారా, ఫైనాన్షియల్ లిటరసీని గ్రామీణ ప్రాంతాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోంది.





# ఐడీబీఐ బ్యాంక్ వాటా విక్రయం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025-26) ముగిసేలోగా ఐడీబీఐ బ్యాంక్‌లో వాటా విక్రయాన్ని పూర్తి చేసే వీలున్నట్లు దీపమ్ కార్యదర్శి అరుణీష్ చావ్లా పేర్కొన్నారు. అర్హతగల బిడ్డర్లు సాధ్యాసాధ్యాల పరిశీలనను దాదాపు పూర్తిచేసిన నేపథ్యంలో తాజా అంచనాకు వచ్చినట్లు వెల్లడించారు. ఫిక్కీ నిర్వహించిన క్యాపిటల్ మార్కెట్ సదస్సు సందర్భంగా చావ్లా విలేకరులతో ఈ అంశాలను ప్రస్తావించారు. ఆస్తుల మానిటైజేషన్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 47,000 కోట్లు సమీకరించే లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే రూ. 20,000 కోట్లు సమకూర్చుకున్నట్లు వెల్లడించారు. అర్హతకలిగి ఆసక్తి ప్రదర్శించిన పార్టీలు ఇప్పటికే బ్యాంక్‌పై ఒక అవగాహనకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన అన్ని ప్రశ్నలకూ జవాబులు సైతం లభించినట్లు తెలియజేశారు. బ్యాంక్‌కు సంబంధించిన అన్ని గణాంకాలు లేదా వివరాలను సమగ్రంగా అందించినట్లు తెలియజేశారు. ఐడీబీఐ బ్యాంక్‌లో బీమా రంగ పీఎస్‌యూ దిగ్గజం ఎల్ఐసీకి 95 శాతం వాటా ఉన్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ డిజిన్వెస్ట్‌మెంట్‌లో భాగంగా దీనిలో 60.72 శాతం వాటాను ఎల్ఐసీ విక్రయించనుంది. ఇక ఎల్ఐసీలో కొంతమేర ప్రభుత్వ వాటా విక్రయ అంశంపై దీపమ్‌తోపాటు.. మర్చంట్ బ్యాంకర్లు, ఎల్ఐసీ ఉమ్మడిగా అంతర్‌మంత్రిత్వ గ్రూప్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు.






# దేశం-విదేశం
## NATIONAL-INTERNATIONAL



# పని ఒత్తిడి.. పట్టరాని ఆవేశం
## తీవ్రస్థాయి నిర్ణయాలకు జైకొడుతున్న యువత

**క్రీట్ (గ్రీస్):** తొమ్మిది నెలల క్రితం అమెరికాలో జరిగిన ఒక హత్య మిగతా అన్ని నేరాల మాదిరిగా ఒకటి, రెండు రోజులు మీడియాలో పతాకశీర్షికలకెక్కి కనుమరుగుకాలేదు. హత్య చేసిన హంతకుడిని శిక్షించాలనే డిమాండ్లకు బదులు అతడిని కీర్తిస్తూ లక్షలాది మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు పలకడం యావత్ ప్రపంచాన్ని విస్మయపరిచింది. హత్యను ఖండించాల్సిందిపోయి అతడికి బెయిల్ ఇవ్వాల్సిందేనని ఆన్‌లైన్‌లో ఒక ఉద్యమమే మొదలైంది. 2024 డిసెంబర్‌లో అమెరికాలో అత్యంత సంపన్న ఆరోగ్యబీమా సంస్థ అయిన 'యునైటెడ్ హెల్త్‌కేర్' సీఈఓ బ్రియాన్ థాంప్సన్‌ను షూట్‌చేసి చంపేసిన లిగి మాంజియోన్ అనే యువకుడి గురించే ఇదంతా. హత్య వంటి తీవ్రస్థాయి హింసను ఒక సగటు మనిషి తప్పుబట్టాల్సింది పోయి వెనకేసుకురావడం వెనకున్న అంతరార్థం ఏమిటనే దానిపై ఇప్పుడు మానసిక వైద్యరంగంలో చర్చమొదలైంది. పనిచేసే చోట నెలకొన్న తీవ్రస్థాయి ఒత్తిడి వాతావరణమే యువత మానసిక అలసటకు గురై, పట్టరాని కోపం, అసహనం, ఉద్రేకం దిశగా పయనింపజేస్తోందని పలువురు మనోవిజ్ఞాన శాస్త్ర నిపుణులు చెబుతున్నారు. థాంప్సన్‌ను హత్యచేయడం సబబేనని ఆన్‌లైన్‌లో నిర్వహించిన సర్వేలో 41 శాతం యువత వ్యాఖ్యానించడం మారుతున్న యువత ఆలోచన ధోరణులకు అద్దంపడుతోందని మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

**అవినీతి, దురాశపై పట్టరాని కోపం**

తాము పనిచేసే సంస్థలో జరిగే అవినీతి, సంస్థ ఉన్నతాధికారులు, యాజమాన్యం దురాశను నేటి యువత ఏమాత్రం సహించట్లేదు. తీవ్రస్థాయి పని ఒత్తిడి, అనుక్షణం మారుతున్న సంస్థలో పని విధానాలు, ఆధునిక పని వాతావరణం సైతం యువతలో అసంతృప్తి జ్వాలలను రాజేస్తూ చివరకు వారిలో పట్టరాని ఆవేశాన్ని మరింత ఎగదోస్తోంది. అన్ని రంగాలకు సంబంధించి యువ ఉద్యోగులు, కార్మికుల మనసులో గూడు కట్టుకుంటున్న అసంతృప్తి తాలూకు వివరాలతో ఏపీఏ 'సైకాలజీ ఆఫ్ వయలెన్స్' జర్నల్ 'హింస్మాతక పిడివాదం' పేరిట ప్రత్యేక సంచికను వెలువర్చింది. గ్రీస్‌లోని క్రెటే విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ అలెక్సియోస్ అర్వాంటిస్ సారథ్యంలో ఈ పరిశోధన జరిగింది.

**ఎన్నింటికో దారి తీస్తున్న మానసిక అలసట**

పనిప్రదేశంలో విపరీతమైన ఒత్తిడి కారణంగా మానసిక అలసట పెరిగిపోయి చివరకు భయం, బాధ, అసంతృప్తి, అసహనం కట్టలు తెంచుకుంటున్నాయి. తమకు అన్యాయం జరిగిపోతోందనే భావన యువతలో పెరిగిపోతోంది. దీంతో అన్యాయానికి హింసతోనే ముగింపు పలకాలనే ధోరణి ఎక్కువవుతోంది. అధ్యయనంలో భాగంగా పరిశోధకులు వందలాది మంది యువ ఉద్యోగుల రోజువారీ మానసిక స్థితిని అంచనావేశారు. మానసిక అలసట, మానసిక స్థితి, హింసాత్మక ఆలోచన స్థాయిలను క్రోడీకరించారు. అతిగా మానసికంగా అలసిపోయినప్పుడు తీవ్రస్థాయి ఆలోచనలు మంచివేనన్న భావన వారిలో పెరిగిపోతోంది. అన్యాయాన్ని అంతమొందించాలంటే హింసే అత్యుత్తమ మార్గమని వాళ్లు భావిస్తున్నారు. ప్రతిరోజూ ఇలాగే మానసిక అలసటకు గురైతే ఆ స్థాయిలో వారిలో బాధ ఎక్కువవుతోంది. వీటిని మూడురకాల సిద్ధాంతాలతో వర్గీకరించవచ్చని మానసిక నిపుణులు చెబుతున్నారు.

**సాధారణ బాధ సైతం...**


సాధారణ బడలిక సిద్ధాంతం ప్రకారం ప్రతిరోజూ అతిపనితో విసిగిపోయిన సందర్భాల్లో ప్రతికూల ఆలోచనలు వెల్లువెత్తుతాయి. ఇక రెండోసిద్ధాంతం ప్రకారం.. చేస్తున్న పనిలో సంతృప్తిలోపించినప్పుడు సైతం మానసిక అలసట, విసుగు పెరుగుతాయి. ఇక మూడో సిద్ధాంతం ప్రకారం తాము ఎంతగా కష్టపడుతున్నా సరైన ప్రాధాన్యత, ఉన్నతాధికారుల నుంచి ప్రశంస దక్కని సందర్భాల్లోనూ మానసి అలసట ఎక్కువై చివరకు హింసాత్మక ఆలోచనలు ఆ యువ ఉద్యోగులను చుట్టుముడుతున్నాయి. ఈ మూడు రకాల సందర్భాల్లోనూ మెజారిటీ యువత తమ వృత్తిలో తమకు సరైన గౌరవం దక్కనప్పుడు, తమ శ్రమకు తగ్గ ఫలితం లభించనప్పుడు తమకు నచ్చేన మార్గంలో సంతృప్తి సాధించేందుకు హింసాత్మక ఆలోచనలకు జైకొడుతున్నారని సర్వేలో తేలింది.

**వ్యవస్థీకృత మార్పుతో..**

ఈ పెడపోకడలపై బహుళజాతి అంతర్జాతీయ సంస్థలు తక్షణం మేల్కొనాలి. సంస్థ అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కష్టపడుతున్న ఉద్యోగులకు తగు ప్రాధాన్యతనిస్తే తోటి ఉద్యోగుల్లో సైతం సంస్థ పట్ల గౌరవం, వారిలో అంకితభావం అనూహ్యంగా పెరుగుతాయి. అప్పుడు ఇలాంటి హింసాత్మక ఆలోచనల వైపు యువత అస్సలు మళ్లదు. అప్పుడు మానసిక అలసట అనే ఊసే ఉండదు. పనిచేసే చోట పారదర్శకత కనిపించేలా చేయడం సంస్థల విద్యుక్తధర్మం. తాము ఎంతగా సంస్థ కోసం కష్టపడినా గౌరవం దక్కట్లేదని భావించే వారిని మేనేజర్లు వీలైనంత త్వరగా గుర్తించి దిద్దుబాటు చర్యలు చేపడితే మొత్తం సంస్థలోనే ప్రతికూలవాతావరణం అనేది మటుమాయం అవుతుంది. ఆ మేరకు ఉన్నతాధికారులు, మేనేజర్లకు సైతం శిక్షణనివ్వాలి. కేవలం సంస్థలో ఉన్నప్పుడు ఉద్యోగి పడే ఆవేదనగా దీనిని తేలిగ్గా తీసుకుంటే మొత్తం సమాజంపైనే ఇది చాన్నాళ్ల తర్వాత ప్రతికూల ప్రభావం చూపుతుంది. సంస్థల దురాశ పై ధ్వజమెత్తాలనే పెడపోకడలు ఎక్కువై విప్లవవాదం మరింతగా సమాజంలో వేళ్లూనుకుంటుంది. మానసిక అలసటకు గురైన ఉద్యోగి తమ సంస్థ నుంచే సాంత్వన కోరుకుంటాడు. అక్కడి అది దక్కని నాడు సంస్థ మాత్రమే కాదు సమాజం సైతం దాని దుష్ప్రభావాలను ఎదుర్కోక తప్పదని మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు.


**హింసాత్మకం.. సాధారణం**

తమ పరిశోధనపై వైద్యనిపుణులు మరో స్పష్టతనిచ్చారు. ''యువతలో మానసిక అలసటకు గురైన ప్రతి ఒక్కరూ ఇలా హింసాత్మక మార్గంలో పయనిస్తున్నారని మేం చెప్పట్లేదు. కానీ ఆ దిశగా అడుగులేసే అవకాశాలు బాగా పెరుగుతున్నాయనేది సుస్పష్టం. ఇది చివరకు హింసాత్మకంగా వ్యవహరించం తప్పు కాదు అనే స్థాయికి యువత ఆలోచన ధోరణి నెమ్మది నెమ్మదిగా మారుతోంది. ఇది అత్యంత ఆందోళనకరం'' అని నిపుణులు ఆవేదన వ్యక్తంచేశారు. ''నేడు ప్రతి నలుగురిలో ముగ్గురు అతి పనిఒత్తిడి బారిన పడుతున్నారు. దీంతో శ్రామికలోకంలో మెజారిటీ యువత తమకు తెలీకుండానే అతివాదానికి మద్దతుపలుకుతోంది. అధిక పనిఒత్తిడి కారణంగా మానసికఅలసటకు గురైన వారిలో చాలా మందిలో అసహనం పెరిగిపోతోంది. దీంతో విధ్వంసకర ఆలోచనలు మొగ్గ తొడుగుతున్నాయి.



# యూరప్ ట్రిప్ ప్లాన్ చేస్తున్నారా.. షెంజెన్ వీసా ధరలు పెరిగాయ్


షెంజెన్ వీసా దరఖాస్తులు మరింత ఖరీదైనవిగా మారాయి. దీనివల్ల భారతీయులకు యూరప్ ప్రయాణాల ఖర్చు పెరిగింది. చాలా యూరోపియన్ దేశాలకు వీసా సమర్పణలను నిర్వహించే ప్రైవేట్ ఏజెన్సీ వీఎఫ్ఎస్ గ్లోబల్ తన సర్వీస్ ఛార్జీలను పెంచడంతో ధరలు పెరిగాయి. 2023 తర్వాత ధరలు పెరగడం ఇదే మొదటిసారి. పెద్దలకు బేస్ షెంజెన్ వీసా ఫీజు దాదాపు రూ. 8,000 రూ. 10,000 వరకు ఉన్నప్పటికీ.. VFS అదనపు సర్వీస్ ఫీజును వసూలు చేస్తుంది. దీనివల్ల వల్ల మొత్తం ఖర్చు పెరుగుతుంది. ఈ కొత్త సర్వీస్ ఫీజు దేశాన్ని బట్టి మారుతూ ఉంటుంది. జర్మనీ ఇప్పుడు రూ.1933, స్విట్జర్లాండ్ రూ.2690, పోర్చుగల్ రూ.3111, ఫ్రాన్స్ రూ.2234, ఆస్ట్రియా రూ.2274 వసూలు చేస్తున్నాయి. కొరియర్ డెలివరీ, ఎస్ఎమ్ఎస్ అప్‌డేట్‌లు, ప్రీమియం లాంజ్ యాక్సెస్ వంటి సేవలకు అదనంగా చెల్లించడాన్ని కూడా దరఖాస్తుదారులు ఎంచుకోవచ్చు. దేశాన్ని బట్టి ఈ ఛార్జీలు కూడా మారుతూ ఉంటాయి. ప్రస్తుతం వీఎఫ్ఎస్ గ్లోబల్ స్విట్జర్లాండ్‌కు ఈ పెరుగుదలను ధృవీకరించింది. కానీ ఇతర దేశాలకు ఫీజులు మారాయా?, లేదా?.. అనే విషయం మీద ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. కరెన్సీ హెచ్చుతగ్గులు కూడా యూరప్ పర్యటనల ఖర్చు పెరగడానికి మరోకారణం అని తెలుస్తోంది. గత దశాబ్ద కాలంలో రూపాయి బాగా బలహీనపడింది. 2015లో ఒక యూరో ధర రూ.72.12గా ఉంది. 2020లో ఇది రూ.84.64కి పెరిగింది. 2023 నాటికి రూ.89.20కు చేరింది. 2024లో దీని విలువ రూ. 90.55గా ఉంది. కాగా జూన్ 2025లో యూరో విలువ మొదటిదారిగా రూ. 100 దాటిపోయింది. ఇది భారతీయ సందర్శకులకు యూరోపియన్ ప్రయాణ ఖర్చును మరింత పెంచింది.





# ట్రంప్ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోండి..
## భారత్‌కు నిక్కీ హేలీ సూచన

**వాషింగ్టన్:** అమెరికా, భారత్ మధ్య ప్రస్తుత పరిస్థితులపై అమెరికా రిపబ్లికన్ నిక్కీ హేలీ సంచలన వ్యాఖ్యలు చేశారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల విషయం, చమురు కొనుగోళ్లపై లేవనెత్తిన అభ్యంతరాన్ని భారత్ సీరియస్‌గా తీసుకోవాలని సూచనలు చేశారు. ట్రంప్, మోదీ మధ్య ఇలాంటి పోరాటం దురదృష్టకరం అని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో చైనాపై కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్‌కు నిక్కీ హేలీ మంచి మిత్రురాలిగా పేరున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆంక్షలు విధించి భారత్‌ను అమెరికా దూరం చేసుకోవడంపై నిక్కీ హేలీ మరోసారి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నిక్కీ హేలీ తాజాగా ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. 'దశాబ్దాలుగా రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల మధ్య ఉన్న స్నేహం, విశ్వాసం ఉంది. రష్యా నుంచి చమురు విషయంలో ట్రంప్ లేవనెత్తిన అభ్యంతరాలను భారత్ సీరియస్‌గా తీసుకోవాలి. దాని పరిష్కారం కోసం వీలైనంత త్వరగా అమెరికాతో కలిసి పనిచేయాలి. వాణిజ్యంలో, రష్యా చమురుపై అభిప్రాయభేదాలు వంటివి పరిష్కరించుకోవడానికి బలమైన చర్చలు, సంప్రదింపులు అవసరం. ఇక, చైనాను ఎదుర్కోవడానికి అమెరికాకు భారత్ మిత్రులుగా ఉండాలి అన్న అంశం చాలా ముఖ్యమైంది. దానిని ఏమాత్రం విస్మరించడకూడదు. చైనాను ఎదుర్కోవాలన్న వ్యూహాత్మక లక్ష్యాల సాధనకు ట్రంప్ నిర్ణయాలు విపత్కరంగా మారాయి. ప్రపంచంలో ఆరోవంతు జనాభాకు కేంద్రం భారత్. అత్యంత యువ జనాభాతో చైనాను దాటేసింది. చైనా జనాభాలో వృద్ధుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్' అని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. అమెరికా, భారత్ మధ్య ఘర్షణల వాతావరణం నేపథ్యంలో మాజీ విదేశాంగ మంత్రి జాన్ కెర్రీ సైతం కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్, అమెరికా మధ్య పోరు దురదృష్టకరమని అభివర్ణించారు. భారత్ లాంటి మిత్రదేశాలను ట్రంప్ దూరం చేసుకోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. నిజమైన దౌత్య ప్రయత్నాలు జరగకుండా, అల్టిమేటంలు జారీ చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. గొప్ప దేశాలు ఎల్లప్పుడూ ప్రజలకు అల్టిమేటంలు ఇవ్వడం ద్వారా గొప్పతనాన్ని ప్రదర్శించవు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా పాలనలో చర్చలు పరస్పర సహకారం, గౌరవం ద్వారా జరిగాయి. కానీ ఇప్పుడు కొంచెం ఎక్కువ ఆదేశాలు, ఒత్తిడితో జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.





# ప్రీతిని అలా చూపించడం అన్యాయంగా అనిపించలేదా?.. శృతిహాసన్ రిప్లై ఇదే!

కోలీవుడ్ భామ శృతిహాసన్ ఇటీవలే కూలీ మూవీతో ప్రేక్షకులను అలరించింది. రజినీకాంత్ హీరోగా వచ్చిన ఈ చిత్రంలో కీలక పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో ప్రీతి అనే పాత్రలో శృతిహాసన్ నటించింది. ఈ మూవీలో టాలీవుడ్ హీరో నాగార్జున, బాలీవుడ్ స్టార్ అమిర్ ఖాన్ సైతం కీలక పాత్రల్లో మెప్పించారు. అయితే తాజాగా ఓ నెటిజన్ శృతి హాసన్ పాత్రపై ఆమెను ప్రశ్నించాడు. ఆస్క్ మీ సమ్‌థింగ్ అంటూ శృతిహాసన్ సోషల్ మీడియాలో చాట్ నిర్వహించింది. ఇది చూసిన ఓ నెటిజన్.. ఆపదలో ఉన్న అమ్మాయిగా ప్రీతి పాత్రను అలా చిత్రీకరించడం మీకు అన్యాయంగా అనిపించలేదా? అని అడిగాడు. దీనికి శృతిహాసన్ కూడా రిప్లై ఇచ్చారు. ఇక్కడ ఆమె బాధలో ఉంది.. కానీ అది మరొకరి విజన్.. ఇక్కడ మీరు చూడాల్సింది న్యాయమా? అన్యాయమా కాదు?.. ఆ పాత్రను మాత్రమే అంటూ సమాధానమిచ్చింది. ఇదంతా దర్శకుడి దృష్టి కోణానికి సంబంధించినది అని అన్నారు. గత ఇంటర్వ్యూలో ప్రీతి పాత్ర గురించి శృతిహాసన్ మాట్లాడింది. తన పాత్ర చాలా భిన్నంగా ఉండడంతో పాటు లోతుగా సంబంధం కలిగి ఉందని అభివర్ణించింది. ప్రీతి పాత్ర మహిళలందరికీ నచ్చుతుందని.. ఆ పాత్ర గురించి నాకు నిజంగా నచ్చింది అదేనని తెలిపింది. ఆమె పాత్రలోని కొన్ని అంశాలతో తాను కనెక్ట్ అయ్యానని వెల్లడించింది. ప్రీతి చాలా బాధ్యతాయుతంగా, చాలా స్ఫూర్తిదాయకంగా ఉంటుందని పేర్కొంది. కాగా.. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.400 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది.



## నేను రెడీలో ఇలా...

'నువ్విలా, జీనియస్, రామ్ లీలా, సెవెన్' వంటి చిత్రాల్లో నటించిన హవీష్ హీరోగా రూపొందుతున్న తాజా చిత్రం 'నేను రెడీ'. నక్కిన త్రినాథరావు దర్శకత్వంలో హార్నిక్స్ ఇండియా ఎల్ఎల్పి బ్యానర్ పై నిఖిల కోనేరు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో కావ్యా థాపర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. శనివారం కావ్య పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమాలో ఆమె ఇలా కనిపించనున్నారంటూ పోస్టర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. "నేను రెడీ' కావ్య కెరీర్‌లో ఓ బెస్ట్ మూవీగా నిలుస్తుంది. ఇటీవల విడుదల చేసిన ఈ సినిమా టైటిల్ గ్లింప్స్‌కి మంచి స్పందన లభించింది. ప్రస్తుతం వేగంగా షూటింగ్ జరుపుతున్నాం" అని యూనిట్ పేర్కొంది.

## ఓటీటీలో రిలీజైనా..

### బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టిస్తున్న మూవీ

థియేటర్‌లో రిలీజైన సినిమాలు నాలుగైదు వారాలకే ఓటీటీలోకి వచ్చేస్తున్నాయి. విజయ్ సేతుపతి నిత్యామీనన్ ప్రధాన పాత్రలో నటించిన సార్ మేడమ్ మూవీ కూడా నెలరోజుల్లోనే ఓటీటీలో ప్రత్యక్షమైంది. పాండిరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం తమిళంలో తలైవాన్ తలైవి పేరిట జూలకై 25న విడుదలైంది. తెలుగులో సార్ మేడమ్ పేరిట ఆగస్టు 1న ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

### సెంచరీ క్లబ్‌లో మూవీ

బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ సంపాదించుకున్న ఈ మూవీ ఆగస్టు 22న అమెజాన్ ప్రైమ్‌లో అందుబాటులోకి వచ్చింది. తెలుగు, తమిళంతో పాటు హిందీ, కన్నడ, మలయాళ భాషల్లోనూ అందుబాటులో ఉంది. అయితే ఓటీటీలోకి వచ్చినా ఇంకా కొన్నిచోట్ల ఈ సినిమా ఆడుతూనే ఉంది. ఈ క్రమంలోనే సార్ మేడమ్ రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ విషయాన్ని చిత్రనిర్మాణ సంస్థ సత్యజోతి ఫిలింస్ ఎక్స్ (ట్విటర్) వేదికగా వెల్లడించింది.

### సినిమా

సార్ మేడమ్ విషయానికి వస్తే.. యోగిబాబు, చెంబన్ వినోద్ జోస్, శరవణన్, కాళి వెంకట్, ఆర్కే సురేశ్, మైనా నందిని తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఎమ్.సుకుమార్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా సంతోష్ నారాయణన్ సంగీతం అందించాడు. ప్రదీప్ రాఘవ్ ఎడిటర్‌గా పని చేశాడు. భార్యా భర్తల మధ్య జరిగే కొట్లాటల సమూహారమే సార్ మేడమ్ సినిమా కథ!



## అదే నాకు ఇష్టమైన పండగ..

### ఆరోజు చీర కట్టుకుని శ్రద్ధగా పూజ చేస్తా..

తెరపై క్యూట్‌గా, స్టయిలిష్‌గా కనిపించే రుక్సార్ థిల్లాన్ (Rukshar Dhillon)కు పండుగలంటే ప్రత్యేకమైన మమకారం. ముఖ్యంగా వినాయక చవితి ఆమె చిన్ననాటి నుంచే గుండె నిండా ముద్ర వేసుకున్న పండుగ. ఆ జ్ఞాపకాలే మీ కోసం.. నేను లండన్‌లో పుట్టినా, నా బాల్యం గోవా వీధుల్లో గడిచింది. అక్కడ వినాయక చవితి అంటే ఊరంతా పండుగ మూడ్‌లో ఉంటుంది. ప్రతి వీధిలో గణపయ్య విగ్రహాలు, రంగురంగుల అలంకారాలు, పూల సువాసనలు ఇప్పటికీ నా మనసులో మెదులుతూనే ఉంటాయి. పండుగ రోజున మోదక్‌ల సువాసన వంటింట్లో నిండిపోతే, స్వర్గం కంటే మిన్నగా అనిపించేది. నైవేద్యం పెట్టాక గణపయ్యకి ఇచ్చిన మొదటి మోదక్ తప్పనిసరిగా నేనే తింటాను. ఇది నా చిన్ననాటి నుంచి కొనసాగుతున్న రొటీన్. ఈసారి వినాయక చవితి కోసం నేను ప్రత్యేకంగా గణపయ్య విగ్రహం ఆర్డర్ చేశాను. పూలతో, దీపాలతో, మోదక్‌లతో ఇంట్లోనే శ్రద్ధగా పూజ చేస్తాను. పండుగ రోజు చీర కట్టుకోవడం మాత్రం కచ్చితంగా చేస్తాను. గణపయ్య విజయాన్ని మాత్రమే కాదు, కష్టాల నుంచి బయటపడే శక్తినీ ఇస్తాడు. అందుకే ఆయన పూజ నా జీవితంలో మొదటి స్థానంలో ఉంటుంది. అలాగే క్రిస్మస్ కూడా నాకు ప్రత్యేకమే. మా అమ్మ క్రైస్తవురాలు. క్రిస్మస్ రోజు ఎర్రని గౌను వేసుకుని, ఫొటోలు తీసి ఫ్యాన్స్‌తో పంచుకోవడం నాకు చాలా ఇష్టం. ఫ్యాషన్ డిజైనింగ్ నేర్చుకున్నాను. కానీ కెమెరా ముందు నిలబడ్డప్పుడు వచ్చే ఆనందం వేరే. అందుకే సినిమాల్లోనే కొనసాగుతున్నాను. నా మొదటి సినిమా కన్నడలో వచ్చింది. తర్వాత తెలుగు తెరపై నానితో కలిసి 'కృష్ణార్జున యుద్ధం' చేశాను. ఆ సినిమాకు వచ్చిన స్పందన నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఫుడ్ లవర్ అయినా, ఫిట్‌నెస్‌లో కాంప్రమైజ్ అవను. ఉదయం యోగా, సాయంత్రం స్విమ్మింగ్ తప్పనిసరి. చర్మం, జుట్టు కోసం పెద్దగా ఏమీ చేయను. వారంలో రెండుసార్లు కొబ్బరి నూనె మసాజ్, రాత్రిళ్లు అలోవెరా అంతే. సినిమాలు ఎంచుకోవడంలో నేను చాలా సెలెక్టివ్. చిన్న పాత్రయినా గుర్తుండిపోయేలా ఉంటేనే చేస్తాను. ఒక ఈవెంట్‌లో ఫొటోలు తీస్తూ అసౌకర్యం కలిగించడంతో అక్కడికక్కడే 'ఇలా చేయొద్దు' అని ఫొటోగ్రాఫర్స్‌కి చెప్పాను. గౌరవం ఉన్న చోటే నేను సౌకర్యంగా ఉంటాను. సెట్లో 'ప్యాక్ అప్' అంటే చాలు– నేను కిచెన్‌లో 'యాక్షన్' మొదలెడతాను. గోవా ఫిష్ కర్రీ నా స్పెషాలిటీ. పాన్‌లో కర్రీ ఉడుకుతుంటే వచ్చే వాసనతో మా వాళ్లు కిచెన్ డోర్ దగ్గర క్యూ కడతారు. ప్రేమలో నా ఆలోచన సింపుల్. ముందు స్నేహం, తర్వాతే ప్రేమ. ఏదైనా టాక్సిక్ అనిపిస్తే ఒక్క క్షణం కూడా ఆగను. లైఫ్‌ను మళ్లీ రీస్టార్ట్ చేస్తాను. ప్రయాణాలు అంటే ప్రాణం. గోవా బీచ్ గాలి తాకితే నా మనసు పొంగిపోతుంది. కేరళ బ్యాక్ వాటర్స్‌లో పడవ ప్రయాణం, మసూరీ హిల్ స్టేషన్ ప్రదేశాలు అన్నీ ఫొటోల్లో కాదు, నా మదిలో ఫ్రేమ్ అయిపోతాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com